* హరివంశము *
రేపు 19-4-64 నుండి
ప్రతి ఆదివారము
ప్రచురింపబడుచున్నది. గమనించారా?
లేకున్న
ఈవారంనుండి తప్పక చదవండి.

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 38

శనివారం 9-5-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 నయాపైసలు

మే నెల భారతి
వెలువడింది!
సాంఘిక, విజ్ఞాన, సారస్వత విషయములపై రచనలతో కథలతో విమర్శలతో వెలువడు ఉత్తమ శ్రేణి మాసపత్రిక.
తప్పక చదవండి!

కాశ్మీర్ వివాదంపై మండలి చర్చకు అబ్దుల్లాను పంపే ప్రసక్తే లేదు

ప్రధాని స్పష్టీకరణ: పాకిస్తాన్‌కు వెళ్లి నివ్వకపోవడం సబబుకాదని ప్రకటన

పార్లమెంటుకు చెప్పకుండా ఏ నిర్ణయం జరగదని రాజ్యసభలో నెహ్రూ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, మే 8: భద్రతామండలికి షేక్ అబ్దుల్లా వెళ్లే ప్రసక్తేలేదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో విస్పష్టప్రకటన చేశారు.

పాకిస్తాన్‌కు రావలసిందని పాక్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ షేక్ అబ్దుల్లాకు ఆహ్వానం పంపడం గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావించి "నిజానికి ఈ ప్రశ్న ఉదయించనేలేదు, అట్టిది ఏ రూపంలోను రాలేదు. అయితే షేక్ పాకిస్తాన్‌కు వెళ్లకుండా నిరోధించడం మాత్రం సవ్యం కాదనుకుంటాను" అని అన్నారు.

శ్రీ ఏ. డి. డి. మణి ప్రేరణపై జరిగిన చర్చకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ పార్లమెంటులో సంప్రతించనిదే కాశ్మీర్ విషయమై షేక్ అబ్దుల్లాతోకాని, మరెవ్వరితోకాని నిర్ణయాలకు రావడం కాని, పరిష్కారం చెయ్యడం కాని జరగదు, జరగదు అని శ్రీ నెహ్రూ పునరుద్ఘాటించారు. లోక్‌సభలో కూడా శ్రీ నెహ్రూ ఇట్టి ప్రకటనచేసి వున్నారు.

సంభాషణల ధోరణి విషయంలో సభవారిలో నమ్మకం వుంచుకోవలసిందని శ్రీ నెహ్రూను శ్రీమతి, శ్రీ వాజ్‌పాయ్ (జనసంఘం), శ్రీ భూపేష్‌గుప్తా (కమ్యూనిస్టు), పి. ఎల్. కురేల్ (సోషలిస్టు), శ్రీ ఏ. ఎమ్. తరీక్ (కాంగ్రెస్) గట్టిగా కోరారు.

సంభాషణలు యింకా సాగుతుండగ సభలో వివరాలు చర్చించడం కష్టమన్నారు. కాశ్మీర్‌కు సరాసరి సంబంధించినవేకాక పరోక్షంగా సంబంధించినవికూడా చర్చకు వచ్చినవని, భారత్–పాకిస్తాన్‌ల సంబంధాలు మున్నగునవికూడా ప్రస్తావనకు వచ్చినవని శ్రీ నెహ్రూ వెల్లడించారు.

శ్రీ నెహ్రూ యింకా యిలా అన్నారు:

'మతాతీత స్వరూపానికి షేక్ అధికప్రాధాన్యమిస్తున్నారని, ద్విజాతిసిద్ధాంతాన్ని ఆయన వ్యతిరేకిస్తున్నారని చెప్పడం తప్పు. యింకా ప్రత్యేకించి వివరాలు వెల్లడించటం కష్టం.

భారత్‌లోను పిలిచితే ఇతరచోట్ల మతాతీత వ్యవస్థను పటిష్టతరం చెయ్యాలని ఆయన అభిలషిస్తున్నారు.

శ్రీ వాజ్‌పాయ్: షేక్‌గారు త్రిజాతి సిద్ధాంతంవారండీ!

శ్రీ నెహ్రూ: నేను చెప్పవలసిందేమో నెప్పేశాను. సంభాషణలన్నీ విపరించడం తికమకలను పెంచుతున్నది.

భద్రత మండలిలో షేక్‌ను నిలబెట్టడానికి ఘట్టాలు చేస్తున్న యత్నాలు గురించి శ్రీమతి ప్రస్తావించగా శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ దానికి మన ప్రతినిధి శ్రీ చాగ్లాయే సమాధానం యిచ్చివున్నారని, తనకు సంబంధించినంతవరకు షేక్ అచ్చటకువెళ్ళే ప్రసక్తేలేదని అన్నారు.

సౌభ్రాతృత్వం అశించి జరిగే సంప్రతింపులలో భారతప్రభుత్వం ప్రతినిధిగా ఒకపొరుడు వెళ్ళజాలదని శ్రీ మణి శ్రీ అబ్దుల్లాకు ఆయూబ్ పంపిన ఆహ్వానం గురించి ప్రస్తావించి వ్యాఖ్యానించగా శ్రీ నెహ్రూ యిలా జవాబిచ్చారు:

ఈ విషయంలో షేక్‌సాహెబ్ ఏమనుకొంటున్నారో ఇప్పుడు నేను చెప్పలేను. కాని ముమ్ముందు ఆయన అచ్చటకు వెళ్ళే పరిస్థితులు ఏర్పడవచ్చు. అట్టిదే జరిగితే ఆయన్ను వెళ్ళనివ్వవలసిందే. నా వరకు ఇంకా ఆ సమస్య ఏ రూపంలోను రాలేదు. ఆయన్ను వెళ్ళనివ్వకుండా అవడం మటుకు న్యాయం కాదు, సవ్యంకాదు.

షేక్ అబ్దుల్లాతో జరిగిన సంభాషణలకు సంబంధించిన పత్రాలను చూడ శ్రీ మణి అభిలషించారు. అందుకు ప్రతిబాదనచేసిన సందర్భంలో ఆయన మాట్లాడుతూ మండలికి షేక్ అబ్దుల్లా వెళ్లేందుకు అనుమతింపబడదని శ్రీ చాగ్లా చేసిన ప్రకటనే భారత ప్రభుత్వపు తుది వైఖరిగా భావించనక్కరలేదన్నారు.

అయూబ్‌కు షేక్ సమాధానం శ్రీ నెహ్రూకు చూపబడింపబడాలని కాశ్మీరుపై అయూబ్‌తో చర్చింపవలసింది భారత ప్రభుత్వంకాని ఏ భారతపౌరుడు కాకూడదన్నారు.

భారత్‌లో కాశ్మీర్ చేరిక తుదిసారి జరిగిపోయినదని టి. టి. కృష్ణమాచారి ఈ సభలో ప్రకటించగా షేక్‌గారు నేరుగా విధమైన ప్రచారం చేస్తూ వున్నారన్నారు.

భారత ప్రభుత్వంకూడా కాశ్మీర్ చేరిక తుదిసారి జరిగిపోయినదని స్పష్టంగా ప్రకటించదగునన్నారు.

షేక్‌అబ్దుల్లా ప్రధానమంత్రి ముందు నష్టమైన ప్రతిపాదనలు ఏమన్నా పెట్టారా? పెట్టినపక్షంలో వాటిపై ప్రధాని అభిప్రాయం ఏమిటిఅని శ్రీ వాజపేయి ప్రశ్నించారు.



టాంగనీకా తిరుగుబాటుతో సంబంధం వున్నదనే ఆరోపణమీద 19 మంది సైనికులను ఇటీవల సైనిక న్యాయస్థానం విచారిస్తున్నప్పటి దృశ్యం. నిరాయుధులనుచేసి సైనికులను కోర్టు భవనానికి వెలుపల హాజరుపరిచారు. —యు. పి. ఐ]

జబ్బల్‌పూర్లో అగ్నిప్రమాదం

15 అడితీలు 24 ఇళ్లు దగ్ధం: 80 లక్షలు నష్టం

జబ్బల్‌పూర్, మే 7: జబ్బల్‌పూర్‌లో నేడు అగ్ని ప్రమాదం సంభవించి 15 కలప అడితీలు, దాదాపు 24 ఇళ్ళు దగ్ధం అయిపోయినాయి. దాదాపు 5 గంటలపాటు అగ్నిదేవుడు వీర విహారం చేశాడు. ఇందువల్ల దాదాపు 80 లక్షల రూపాయల ఆస్తినష్టం అయివుండ వచ్చునని అంచనా వేయబడుతున్నది.

జబ్బల్‌పూర్‌లో మదన్‌మహల్ ప్రాంతంలో మధ్యాహ్నం 12–15 గంటలకు ఈ అగ్ని ప్రమాదం ప్రారంభమైంది. ఈ ప్రాంతంలోని పట్టణంలో కలప అడితీలు, కోతమిల్లులు కేంద్రీకృతమై వున్నాయి. అగ్నికి తోడు గాలికూడా జోరైంది. దానితో ఆ అగ్ని చుట్టుపట్టలకుగూడా వ్యాపించింది 10 అగ్నిమాపక దళాలు గంటల తరబడి పని చేశాయి. ఆర్డినెన్సు ఫ్యాక్టరీ, కేంద్ర ఆర్డినెన్సు డిపో, గన్ కారేజి ఫ్యాక్టరీలోవుండే అగ్నిమాపక యంత్రదళాలుగూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. సాయంత్రం ఐదింటికిగాని మంటలు చల్లారలేదు.

సమీపంలోనే పెట్రోలు నంపుగూడా వున్నది. కాని దానికి నిప్పు అంటుకోకుండా కట్టుదిట్టాలు చేసినందువల్ల ఈ ప్రమాదం ఇంతటితో ఆగిపోయింది.

తూర్పు ఆఫ్రికాలో ఘోర భూకంపం

టాంగనీకాకు పెద్ద దెబ్బ: వందలకొద్దీ జనం నిరాశ్రయులు

దారెస్సలాం, మే 8: భూకంపం వల్ల టాంగనీకాలో అనేకమంది నిరాశ్రయులైపోయినారు. ఈ భూకంపం తూర్పు ఆఫ్రికాలో చాలాచోట్ల సంభవించింది. ఇది నిన్న జరిగింది.

టాంగనీకా ఉత్తరప్రాంతం పరిపాలనా కార్యదర్శి శ్రీ ఏ. డివాసీ నిరాశ్రయులైనవారికి గుడారాలు, బట్టలు, ఆహార పదార్థాలు, గృహపరికరాలు ఇచ్చి సహాయపడవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

నిర్వాసుల సహాయార్థం ఆయన ఒక ఉద్యమాన్నికూడా ప్రారంభించారు.

ఆయన ఈ ప్రయత్నాన్ని అధ్యక్షుడు శ్రీ నెరీరీ వెంటనే బలపరిచారు.

దేశానికి ఈ విధంగా నష్టం కల్గినందుకు శ్రీ నెరీరీ తమ విచారాన్ని వ్యక్తంచేశారు. నష్టపడినవారికి సహాయపడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

నుమ్యారా, డెరకూట పట్టణాలలోకూడా ఈ భూకంపంవల్ల తీవ్రమైననష్టంవాటిల్లినట్లు తెలుస్తున్నది.

కెన్యా రాజధాని నైరోబీకూడా భూకంప ప్రకంపం వున్నదని నైరోబీ నిశ్శబ్దాలయంలోని ఒక అధికారి జోస్యం చెప్పారు.

రేపనింగు ఉండదు

థామస్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 7: ఆహారధాన్యాలకు సంబంధించి రేపటంలో ఎక్కడైనాసరే కేవలం నింగును ప్రవేశపెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, అటువంటి ప్రతిపాదనగూడా ఏమీలేదని శ్రీ ఏ. ఎం. థామస్ నేడు రాజ్యసభకు తెలియజేశారు.

అయితే ఆహారధాన్యాలకు గల్గిన్న దరలను నిర్ణయించాలని ప్రభుత్వం ఆలోచనచేస్తున్నదని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలాలకు వివరాలు తయారు చేయబడుతున్నాయనికూడా ఆయన చెప్పారు.

పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు బిల్లు

రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 7. 1964 భారత పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ, బి. ఆర్ భగత్ బిల్లుపై [illegible] ప్రసంగించారు. [illegible] పరిశ్రమలు [illegible] ప్రత్యేకించి [illegible] ఆధునికీకరణలో కీలక పాత్రధారులు చిన్న, మధ్యతరహా పరిశ్రమలకూ అభివృద్ధి పరచటంలో ఇవి గొప్పపాత్ర నిర్వహించగలవని చెప్పారు.

ఆర్థికాభివృద్ధి బ్యాంకు ఆర్థికశక్తి కేంద్రీకరణను ప్రోత్సహించి, దేశంలో గుత్త వ్యాపార శోషణలను ఎటిష్టం చేయవచ్చునంటూ శ్రీ భూపేశ్‌గుప్త వ్యక్తం చేసిన భయం నిరాధారమైనదని శ్రీ భగత్ తెలిపారు.

అర్థమైన పరిశ్రమలకు కావలసిన పెట్టుబడిని సరుకూర్చడానికి ఈ బ్యాంకుకు డబ్బు కొరత ఉండదని కూడా ఆయన సభ్యులకు హామీ ఇచ్చారు.

కాశ్మీర్‌పై మండలి చర్చ ఏ నిర్ణయం లేకుండా సమాప్తమయ్యే సూచన

పాక్-భారత్ ముఖాముఖి చర్చలే ఉత్తమమార్గమని సభ్యులభావం: థాంట్‌ను చొప్పించే యత్నం విఫలం

ఐక్యరాజ్యసమితి, మే 8:

కాశ్మీర్ వివాదంలో ఇకముందు తీసుకోవలసిన చర్యను గూర్చి భద్రతామండలి సభ్యులు నేడు తమలో తాము ఇష్టాగోష్ఠి సమాలోచనలు జరుపుకున్నారు.

పాకిస్తాన్ కోరినట్లుగా శ్రీ అబ్దుల్లాను ఆహ్వానించేందుకు మండలి సభ్యులలో అధికసంఖ్యాకులు వ్యతిరేకించారని ఆ తరువాత అభిజ్ఞవర్గాలవారు పేర్కొన్నారు.

భద్రతామండలి సోమవారంనాడు తిరిగి చర్చ కొనసాగించి నప్పుడు, శ్రీ భుట్టో ప్రసంగానంతరం మొరాక్కో, నార్వే ప్రతినిధులు, మరొకరో, ఇద్దరో సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తంచేసి, నిర్దిష్టమైన చర్యతో నిమిత్తం లేకుండానే మండలి సమావేశాన్ని ముగించేందుకు ప్రయత్నించవచ్చు.

అంతేకాక భారత పాకిస్తాన్ దేశాలమధ్య ప్రత్యక్ష సమాలోచనలు జరగాలని మండలి సభ్యులు కోరుతున్నారనీ, భారత-పాకిస్తాన్ దేశాల దేశీయాంగ మంత్రుల సమావేశాలు సాధించిన సత్ఫలితాన్ని వారు గమనించారనీకూడా తెలిసింది.

కాశ్మీర్ సమస్యపై భారత – పాకిస్తాన్ దేశాల మంతనాలలో సమితి కార్యదర్శి ఉథాంట్ సహాయాన్ని, లేక మధ్యవర్తిత్వాన్ని గాని చొప్పించేందుకు అమెరికా నేడు ప్రయత్నించి విఫలమైనదికూడా తెలియవచ్చింది. అమెరికా చేసిన ఈ సూచన ప్రతిఘటించబడింది. ప్రస్తుత వాతావరణంలో దీనివల్ల ప్రయోజనం ఉండకపోగా హాని కలుగవచ్చునని కొందరు సభ్యులు భావించారు.

సోమవారందాకా మండలి వాయిదా

ఐక్యరాజ్యసమితి, మే 8: భద్రతా మండలిలో కాశ్మీర్‌పై చర్చ సోమవారందాకా వాయిదా పడింది. నిన్నటి సమావేశంలో భారత ప్రతినిధి ఒక్కరే మాట్లాడారు.

మద్రాస్‌లో 107 డిగ్రీల ఉష్ణం

ఉదయంనుండి వడగాడ్పు

మద్రాస్, మే 8: ఇవ్వాళ మధ్యాహ్నం 1 గంటకు నగరములో ఉష్ణోగ్రత 107.2 డిగ్రీలు వుంది. మధ్యాహ్నం సముద్రపుగాలి తిరిగేలోగా 110 డిగ్రీల వరకు పోవచ్చునని వాతావరణ పరిశీలన కార్యాలయంద్వారా తెలిసింది.

ఉదయం 9 గంటలనుండే వడగాడ్పు ప్రారంభమైంది.

సత్యేనా ప్రభృతులు కాంగ్రెస్‌లో ప్రవేశం

లక్నో, మే 8: యునైటెడ్ సోషలిస్టు పార్టీకి చెందిన శ్రీయుతులు శిబన్ లాల్ సక్సేనా, వాసుదేవనారాయణ్ తివారీ, దుర్గాప్రసాద్ కాంగ్రెస్ అధ్యక్షులనిజాన్నపై కాంగ్రెస్‌లో చేరారని, శాసనసభలో ఇకనిలుపట వారు కాంగ్రెస్‌వారినమ కూర్చుంటారని సభాపతి మదనమోహన్‌వర్మ నిన్న ప్రకటించారు.

ఏ.ఐ.సి.సి.లో చర్చకు వచ్చే విషయాలు

కార్యవర్గంచే ఎజెండా నికరం

న్యూఢిల్లీ, మే 7: బొంబాయిలో మే 15, 16, 17 తేదీలలో జరిగే అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశంలో 'అల్ప సంఖ్యాకులు, మతకలహాల సమస్య'కు సంబంధించిన తీర్మానం, ప్రజాస్వామ్యం – సామ్యవాదానికి సంబంధించిన భువనేశ్వర్ తీర్మానం అమలుపై థేబర్ సంఘం నివేదిక, మున్నగు అంశాలు చర్చింపబడతాయి.

కాంగ్రెసు కార్యవర్గం నేడిక్కడ అనధికార సమావేశాన్ని జరిపి అఖిలభారత కాంగ్రెసు సంఘం సమావేశానికి ఎజెండను నికరం చేసింది.

బొంబాయి సమావేశంలో మద్యనిషేధ సంఘం నివేదికను చర్చకు పెట్టరాదని నిశ్చయించుకున్నట్లు ఏ.ఐ.సి.సి. ప్రతినిధి ఒకరు వెల్లడిచేశారు. ఆ నివేదిక పెద్దదిగా ఉన్నందున దానిని పరిశీలించటానికి సభ్యులకు మరికొంత వ్యవధి కావలసి ఉంటుందని, అందువల్ల మరొక సమావేశంలో దీనిని చర్చించవచ్చునని నిర్ణయించుకున్నారని ఆయన చెప్పారు.

కార్యవర్గం బొంబాయి సమావేశానికి ఈ దిగువ ఎజెండాను నిర్ణయించింది.

1. ప్రజాస్వామ్యం— సోషలిజం తీర్మానం అమలుకు సంబంధించిన థేబర్ సంఘం నివేదికపై చర్చ. 2. రాజ్యాంగ సవరణలపై పరిశీలన. 3. అల్పసంఖ్యాకులు, మత కలహాల సమస్యకు సంబంధించిన తీర్మానంపై చర్చ. 4. అనధికార తీర్మానాలపై చర్చ.

కార్యవర్గం మే 14వ తేదీన మధ్యాహ్నం 3½ గంటలకు, మే 15వ తేదీన ఉదయం బొంబాయిలో సమావేశమవుతుంది.

అఖిలభారత కాంగ్రెసు సంఘం సమావేశం మే 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుంది. మే 16వ తేదీ రోజంతా మే 17వ తేదీ ఉదయం సంఘం సమావేశమవుతుంది. ఈ సమావేశం బొంబాయిలో షణ్ముగానంద హాల్లో జరుగుతుంది.

థేబర్ సంఘం నివేదిక నేటి సాయంత్రమే నికరం చేయబడింది.

అనధికార తీర్మానాలు

80 పైచిలుకు అనధికార తీర్మానాలను మాత్రమే కాకుండా రాకుమారులకిచ్చే భరణాలు, హక్కుల సమస్యపై అనధికార తీర్మానాల సంఘం వారి నివేదికనుకూడా పరిశీలిస్తారు. అనధికార తీర్మానాలలో చాలా భాగం కామరాజు పథక నిర్వహణకు సంబంధించినవని తెలుస్తున్నది.

కాంగ్రెసు కార్యకర్తలశిక్షణకార్యక్రమంపై ఒక నివేదిక సమావేశానికి సమర్పించబడవచ్చును.

వోటింగు హక్కులను కాంగ్రెసు సమర్థ సభ్యులకు పరిమితం చేయాలని సూచించే రాజ్యాంగ సవరణను ఏ.ఐ.సి.సి. సమావేశం పరిశీలిస్తుంది.

నేటి సమావేశంలో పాల్గొన్నవారుకాంగ్రెసు అధ్యక్షుడు, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీయుతులు మొరార్జీదేశాయ్, లాల్‌బహదూర్‌శాస్త్రి, జగజీవన్‌రాం, వై.బి.చవాన్, ఎస్.కె.పాటిల్, డి.సంజీవయ్య, రాంసుభాగ్‌సింగ్, జి.రాజగోపాలన్, టి.మనేన్. ఆహ్వానితులు: శ్రీ నెహ్రూ, శ్రీయుతులు టి.టి.కృష్ణమాచారి. యు.ఎన్. థేబర్, సర్దార్ స్వర్ణసింగ్, సి.సుబ్రమణ్యం, వి.కె.కృష్ణమీనన్.

మే 14వ తేదీన బొంబాయిలో జరిగే కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి ప్రధాని శ్రీ నెహ్రూ హాజరవుతారు. మే 16వ తేదీన ఏ.ఐ.సి.సి. సమావేశం పూర్తి అయ్యేంతవరకు వరకు ఆయన బొంబాయిలో ఉంటారు.

ప్రధాని బొంబాయికి మే 14వ తేదీన వెళ్తారో, ఒకరోజు ముందుగానే వెళ్తారో ఇంకా నిర్ణయం కాలేదు.

ఏ.ఐ.సి.సి. సమావేశానంతరం ప్రధాని శ్రీ నెహ్రూ అక్కడ కొద్ది రోజులు విశ్రాంతి తీసుకోవలసి ఉండెకుకాని పార్లమెంటు ప్రత్యేక సమావేశం మే 27వ తేదీనుండి జూన్ 5వ తేదీవరకు జరగనున్నందున ఆ కార్యక్రమం వాయిదా పడింది.

నయాపైస పేరుతో బాటు 'పైసా' మార్పు

రాజ్యసభ చర్చలో సూచనపై ఆలోచనకు మంత్రి సమ్మతి

న్యూఢిల్లీ, మే 7: రాజ్యసభలో నేడు 'నయాపైస' పేరును 'పైసగా మార్చే బిల్లుపై చర్చ సందర్భంలో ముఖ్యంగా జనసంఘం సభ్యులు వింత వింత సూచనలు చేశారు.

శ్రీ ఎ.బి.వాజపేయి దశాంశ నాణెముల పద్ధతిని తెచ్చుకోవటము తిరోగమనం' అనీ 'అణా' అనేది కబీరు మొదలైనవారి రచనలలో కూడా స్థానం పొందిందనీ అన్నారు. ప్రభుత్వంఅప్రధానమైన నవిషయాలపై ఎక్కువ శ్రద్ధ చూపుతున్నదనీ,స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మనం గట్టిగా సాధించింది దశాంశ నాణములనే కాబట్టి నయాపైసను నెహ్రూపైస' అంటే ఇంకా బాగుంటుందనికూడా ఆయన అన్నారు.

శ్రీ వి.ఎం.చోడ్డియా నయాపైసలను రాతితో తయారుచేస్తే జేబులు బరువుగా నైనా ఉంటాయన్నారు.

ఈ సూచనను పురస్కరించుకుని కాంగ్రెసు సభ్యుడు శ్రీ గుజ్జాల్‌బాబు మమ్మల్ని మళ్ళా రాతియుగంలోకి తీసుకుపోకండి', అని చమత్కరించారు.

ఇంకో కాంగ్రెసు సభ్యుడు డాక్టర్ నిహార్ రంజన్‌రే, నాణెము రూపాయిలో నూటలో వంతు కాబట్టి శతక్' అని పేరుపెడితే బాగుంటుందన్నారు.

శ్రీ భూపేశ్‌గుప్తా కొంచెం ఘనంగా కనిపించేటట్లు ఈ నాణెమును పెద్దదిగా తయారుచేయించాలన్నారు. కరెన్సీనోట్లున మన సంస్కృతిని ప్రతిఫలించేటట్లు కళాత్మకంగా అచ్చు వేయించాలని కూడా అన్నారు.

ఆర్థికశాఖ సహాయ మంత్రి బి.ఆర్.భగత్ జవాబు చెబుతూ పాత నాణెముల మీద మమకారం పెట్టుకోవద్దని శ్రీ వాజపేయిని కోరారు. దశాంశనాణెముల పద్ధతివల్ల చాలా ప్రయోజనము ఉండదనీ, బాగా ఆలోచించే ఈ పద్ధతిని ప్రవేశపెట్టబడిందనీ అన్నారు. పైసాజు పెంచే విషయంలో ఆలోచిస్తామన్నారు.

జూన్ 1 నుంచి, ఇప్పటి నయాపైసను 'పైస' అని వ్యవహరించడానికి ఉద్దేశించిన ఈ బిల్లును లోకసభ ఆమోదించిన రూపంలో రాజ్యసభకూడా ఆమోదించింది.

విందులో మత్తుమందు

రష్యాకు అమెరికా బ్రిటన్‌ల అధిక్షేపణ

వాషింగ్టన్, మే 8: ఇటీవల బ్లాక్ సీ రేవు ఒడెస్సాను సందర్శించినప్పుడు మాస్కోలోని అమెరికా దౌత్యప్రతినిధి కార్యాలయం తాలూకుముగ్గురుఅమెరికన్ సైనిక వ్యవహారాల ప్రతినిధులకు మత్తుమందు యివ్వబడినట్టు భావిస్తున్న విషయమై అమెరికా రష్యాకు ఆక్షేపణ తెలియచేసింది.

ఈ విషయాన్ని అమెరికా విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

మార్చి 25వ తేదీ సాయంత్రం జరిగిన విందులో మత్తుమందు యివ్వబడినట్టు వారు ముగ్గురు భావిస్తున్నారని అమెరికా తన ఆక్షేపణ పత్రంలో తెలియచేసింది.

మే 2వ తేదీన అమెరికా, రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖకు తన నిరసనను అందచేసింది.

ఒడెస్సాలో మాస్కోలోని బ్రిటిష్ నౌకా వ్యవహారాల సహాయాధికారిలెఫ్టినెంట్-కమాండర్ జె. హార్వే-సామ్యూల్‌కు మత్తుమందు యివ్వబడినట్టు కనిపించిన విషయమై బ్రిటన్ రష్యాకు ఆక్షేపణ తెల్పిందని లండన్‌లో విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకరు నిన్న వెల్లడిచేశారు.

తంతి తపాలాశాఖ పేరు మార్పు

న్యూఢిల్లీ, మే 7: తంతి తపాలాశాఖ పేరు మారుస్తారని, అప్పుడు దానిని "కమ్యూనికేషన్"లశాఖ ఉంటారని తెలియచున్నది.



భారతదేశంలో నిర్మించిన హెచ్. ఎఫ్. - 24 సూపర్సోనిక్ విమానం

* వర్గ ప్రకటనలు *

కావలెను

ఈ క్రింది ఊళ్లలో ఆంధ్రపత్రిక, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై నిర్వహించుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
జంగారెడ్డిగూడెం	పశ్చిమగోదావరి
మధిర	ఖమ్మం
అలీర్	నల్గొండ

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

కావలెను

యు. యం. టి. యస్. మిడిల్ స్కూలు, ఆదోనివరము, చిత్తూరు జిల్లాలో పనిచేయుటకు అర్హతగల ఈ క్రింది ఉపాధ్యాయులు కావలెను. గవర్నమెంటు స్కేలు ప్రకారము జీతములివ్వబడును. దరఖాస్తులు 25-5-64 తేదీ లోపుగా కరస్పాండెంటుగారికి చేరవలెను. దరఖాస్తు నకలును జిల్లా విద్యాశాఖాధికారి, చిత్తూరుకు పంపవలెను.

1. రెండవ గ్రేడు తెలుగు పండితుడు
2. హిందీ పండితుడు
3. వ్యాయామోపాధ్యాయుడు (P.E.T.)
4. డ్రాయింగు టీచరు.

కరస్పాండెంటు.

లైట్‌హౌసెస్, లైట్‌షిప్స్ శాఖ

కేరళ రాష్ట్రములోని కోవిలం (త్రివేంద్రం) లో లైట్‌హౌస్ టవర్, పవర్‌హౌస్, క్వార్టర్సు, ఇన్‌స్పెక్షను గృహములు మరియు పిబ్బందిగృహములు వగైరాలను నిర్మించుటకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ లైట్‌హౌసెస్ మరియు లైట్‌షిప్స్, రవాణామాత్యశాఖ, సెంట్రల్ సెక్రటేరియట్, న్యూఢిల్లీ వారిచే టెండర్లు అందుకొనబడు ఆఖరు తేదీని 15-6-64 నకు పొడిగించడమైనది. ఎస్టిమేటుసొమ్ము రు. 3,89,100 టెండరు ఫారములు రూ. 15/- వాస్తవమైన ప్రకటన తేది 7-3-64 ఇండియన్ ట్రేడ్ జర్నల్‌లో ప్రచురించబడినది.

DA – 7(12)/64

[redacted]

స్వచ్ఛమైన నెయ్యి కావలెనా?
అయితే
ఆగ్‌మార్క్
నెయ్యి
కొనండి
ఇది స్వచ్ఛతకు
మరియు
శ్రేష్ఠతకు చిహ్నము
ఆగ్‌మార్క్ నెయ్యి. స్పెషల్. జనరల్. స్టాండర్డ్ అని మూడు గ్రేడులలో 1 కి.గ్రా., ½ కి.గ్రా., 2 కి.గ్రా. టిన్నులలో పెద్ద స్టోర్సు లన్నిటి యందు దొరుకును.

ఆహార, వ్యవసాయ మాత్య శాఖ
భారత ప్రభుత్వము
DA 64/42

ప్లాజా—మద్రాసు లో

ఆదివారం తేదీ 10-5-64 ఉ॥ 10 గం॥ లకు

ఎం. ఎల్. ఏ. (తెలుగు)

సావిత్రి, జగ్గయ్య, రమణామూర్తి, రమనారెడ్డి మొదలగువారు నటించిన చిత్రం

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

నెం. DCE/CN/4 of 1964

డిప్యూటీ చీఫ్ ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్) దక్షిణ రైల్వే, హుబ్లి వారిచే క్రింద వివరించిన పనులకు వేరువేరుగా సీల్డు టెండర్లు 25-5-64 వ తేదీ మ॥ 1 గంటవరకు అందుకొనబడును.

(1) హుబ్లి వర్క్‌షాపు రీ మోడలింగ్: తూర్పుదిశయందు ప్రవేశమార్గమును, కారేజ్ గ్రిడ్‌ను ఏర్పరచుట, వర్క్‌షాపు ఆవరణములోపల జరన్ ఫౌండ్రికి కావలసిన ఎరువు లేక పనువు హాల్డింగ్ ఇనుకను సప్లయిచేయుట. సుమారు విలువ: రూ. 15000/- ధరావతు సొమ్ము రూ. 375/-

టెండరు ఫారములు జారీచేయుటకు చివరి తేదీ: 20-5-64

ధరావతు సొమ్మును డిపాజిటు చేయుటకు ఆఖరు తేదీ: 22-5-64 మ॥3॥ంలకు

టెండరు ఫారములు దాఖలుచేయుటకు చివరి తేదీ: 25-5-64 మ॥ 1 గంటలు

టెండర్లు తెరువబడు తేదీ: 25-5-64 మ॥ 3 గంటలు.

ఎన్నెస్టు సొమ్ము పై తెలిపిన చివరి గడువు దినములలోగా చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పి. టి. మద్రాసు లేక డివిజనల్ పేమాస్టర్, దక్షిణరైల్వే, హుబ్లి, వారిపేర చెల్లించి, పొందిన రసీదు టెండరుతో తప్పక జతచేసి పంపవలెను.

టెండరు ఫారములు (ఇతరులకు మార్చరాదు) మరియు ఇతర వివరములు కావలసినవారు ఒక్కొక్క టెండరు ఫారము నెట్టు 1 కి రు. 10/-స్వయంగా డిప్యూటీ చీఫ్ ఇంజనీరు కన్‌స్ట్రక్షన్, హుబ్లి, వారికి టెండరుటల్లు చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పి. టి. మద్రాసు, లేక డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, హుబ్లి, లేక యీ రైల్వేలోగల ఏ స్టేషను మాస్టరుకైనను చెల్లించి పొందిన రసీదు దాఖలుచేసి పొందవచ్చును. టెండరు ఫారములు లక్షి సొమ్ము యే రూపములో చెల్లించినను, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్, హుబ్లి, వారిచే విడాకరింపబడును.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్/కన్/హుబ్లి.
నెం. DCE/W. 496/11
తేది: 30-4-64.

1964

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: స్టీల్ స్ట్రీట్ హౌస్, 4 వ అంతస్తు, దిన్‌షాచార్డ్, బాంబే-1,
మద్రాసు-నాగపట్నం/స్ట్రెయిట్స్
I.G.S.S. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'
తేది 11-5-64 మద్రాసు నుండి గు
తేది 12-5-64 నాగపట్నం నుండి గు
పై నౌక బయలుదేరును. నౌక యొక్క యేర్పాట్లు ఉ॥ 11 గంటలకు నార్తుకై యందు ప్రారంభమగును. నౌక సా॥ 4 గంటలకు రేవువదలును. ఆదివం మద్రాసులో మ॥ 2 గంటలకు తర్వాత వైద్య పరీక్షకు హాజరగు ప్రయాణీకులు, నౌకలో ఎక్కు లాంఛనములకు అలస్యంగా వచ్చినవారగుదురు. కావ ఈ ప్రయాణమునకు అనుమతింపబడరు.
ఏజంట్లు:
కే.పి.వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"

దండకారణ్య-బలంగీర్-కిరిబురు రైల్వే ప్రాజెక్టులు

— టెండరు నోటీసు నెం. KB/6J/64 తేది 1-5-1964

కూపెర్ హిల్లీ రిచ్ (గ్రూపు 'ఎం') యొక్క క్రింది సెక్షన్లలో మట్టిపని, వంతెనలు, సీల్చబడ్డ గృహములు మరియు పెక్కు యితర పనులు చేయుటకు మరియు ప్రస్తు తము నిర్మాణములోనున్న కొత్తవలస-బైలదిల్లా లైనుయొక్క జైపూరు సమీపమున రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మించుటకు సంబంధించిన పనులకు అనుభవవంతులైన కంట్రాక్టర్లవద్దనుండి నిర్మించిన ఫారములలో వేరువేరుగా సీలుచేసిన టెండర్లు 4-6-64 తేదీ మ॥ 3-00 గం॥ల వరకు కోరబడుచున్నవి. టెండర్లను అదే రోజు సా॥ 3-30 గంటలకు దిగువ సంతకపుదారు ఆఫీసులో తెరువబడును.

పథకపు నెం.	సెక్షన్	పైనేటి నుండి	పైనేటి వరకు	సుమారు విలువ	టెండరుతో చెల్లించవలసిన ఎర్నెస్టుసొమ్ము
				రు.	రు.
1.	2/4	10400	19800	6,77,289	13,545
2.	4/6	19800	26900	11,15,036	20,000
3.	14/15	72050	74300	6,27,087	12,542
4.	బలిలి మరియు కిడిన్‌డిల్‌లో పిబ్బంది గృహములు, సర్వేను భవనములు మరియు యితర పెక్కు పనులు నిర్మాణము ...			7,07,400	14,148
5.	నెం. 43 జైపూరు-నౌరంగపూరు నేషనల్ హైవే (జైపూరు-మలిగుడ స్టేషనులకు మధ్య) రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణము, బ్రిడ్జి అప్రోచ్ రోడ్లమట్టి పని, ఇతర పనులు			5,46,120	10,922

కాంట్రాక్టు షరతులు వగైరాగల టెండరు ఫారములు కావలసినవారు డివిజనల్ పే మాస్టర్, దండకారణ్య-బలంగీర్-కిరిబురు రైల్వే ప్రాజెక్టులు, జగదల్‌పూర్ (ఎం.పి.) వారికి టెండరు డాకుమెంట్ల ఖరీదు క్రింద సెక్షన్ 1 కి రు. 10/- (పది రూపాయలు మాత్రమే) – తిరుగు జమ రాదు – వంతున స్వయముగా గాని లేక మనియార్డరుద్వారా గాని చెల్లించి, పొందిన రశీదును క్రింది సంతకపుదారునికి దాఖలుపరిచి, 3-6-1964 వ తేదీ సా॥ 5-30 వరకు ఆఫీసు పనిచేయు వేళలయందు పొందవచ్చును.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్,
దండకారణ్య-బలంగీర్-కిరిబురు రైల్వే ప్రాజెక్టులు,
జగదల్‌పూర్.

అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థవారు 8 టన్నుల బరువుగల గణితం, శాస్త్రీయ పాఠ్యగ్రంథాలను గ్రాంట్సు కమిషన్ వారికి బహూకరించారు. దేశంలోని 16 కేంద్రాలకు వీనిని పంచుతారు. మే 6 న ఢిల్లీలో వీనిని గ్రాంట్సు కమిషన్ అధ్యక్షుడు డాక్టరు కొఠారి (ఎడమనుంచి మూడవవారు) విద్యాశాఖ కార్యదర్శి శ్రీ రాజా రాయ్‌సింగ్ (ఎడమనుంచి అయిదవవారు) వీనిని స్వీకరించారు. అమెరికా సహాయసంస్థ ప్రతినిధులను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

రాజ్యాంగం 17 వ సవరణ బిల్లు

పునరుద్ధరణకు కొందరి వ్యతిరేకత

న్యూఢిల్లీ, మే 7: రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభ ప్రత్యేక సమావేశంలో పునరుద్ధరణను వ్యతిరేకిస్తూ 10 మంది పార్లమెంటుసభ్యులు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు ఒక ఉత్తరం వ్రాశారు.

ఈ పదిమంది పార్లమెంటులోని స్వతంత్ర, డి. ఎం. కె., ముస్లిలీగుపార్టీలకు చెందిన సభ్యులు.

ఈ బిల్లు ఒకసారి విఫలం అయిందిగనుక, దానిపై ప్రజల అభిప్రాయం ఎట్లావున్నదో తెలుసుకొనేందుకు వీలుగా సభ్యులను వారివారి నియోజకవర్గాలలో పర్యటించే సావకాశాన్ని ఇచ్చివుండవలసిందని, తిరిగి ప్రజాభిప్రాయాన్ని జాతరుచేయకుండా ఇటువంటి ముఖ్యమైన చట్టాన్ని పునరుద్ధరింప ప్రయత్నించడం ప్రజాస్వామ్యధర్మ విరుద్ధంగా వున్నదని వీరు ఈ ఉత్తరంలో ప్రధానమంత్రికి తెలియజేశారు.

ఈ బిల్లు ఈసారి చర్చకు వచ్చినప్పుడు కాంగ్రెస్‌వారందరికి "విప్" తో నిమిత్తం లేకుండా స్వతంత్రంగా ఓటుచేసే అధికారాన్ని ఇవ్వాలనిగూడా వీరు సూచించారు.

ఈ లేఖమీద సంతకాలు చేసినవారిలో శ్రీయుతులు ఎస్. జి. రంగా, సి. ఎల్. నరసింహారెడ్డి, ఎస్.ఎస్. మారిస్వామి, శ్రీముత్తు గౌండర్ ప్రభృతులు వున్నారు.

తూ. గోదావరిజిల్లాలో 7 తాలూకాలకు రిమిషన్

కాకినాడ, మే 8: తూర్పుగోదావరిజిల్లాలో గతసంవత్సరం కాటామానికి, వరదలకు గురియై దెబ్బతిన్న పెద్దాపురం, పిఠాపురం, పత్రిపాలు, ఎల్లవరం, తుని, కాకినాడ, రాజమండ్రి తాలూకాలకు, దాదాపు రు 12.5 లక్షలమేరకు భూమిశిస్తు రిమిషన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మంజూరుచేసింది.

(స్వ. వి.)

దక్షిణ రైల్వే

తాంబరం - చెంగల్పట్టు సెక్షనుమీద రైళ్ల సర్వీసు విషయమై

11-5-64 మొదలు నెం. 619 తాంబరము – చెంగల్పట్టు పాసింజరుబండి క్రింద తెలిపిన మార్పుచేయబడిన వేళలో నడుచును.

తాంబరం	పోక 15-45
చెంగల్పట్టు	రాక 16-55

వేళల వివరములను ఆయా స్టేషను మాస్టర్ల వద్దనుండి పొందవచ్చును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు

ది ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్,

(వాలంటరీ లిక్విడేషన్‌లో నున్న సంస్థ)
10/11, తంబుచెట్టి వీధి, మద్రాసు-1
ఆఖరు సమావేశపు నోటీసు

509 సెక్షన్ ప్రకారము యిందువలన నోటీసు యివ్వడమేమనగా, 1964 జూన్ 12వ తేదీ సాయంత్రం 3 గంటలకు మరియు 4 గంటలకు వరుసగా పై కంపెనీ సభ్యుల యొక్కయు, ఋణదాతల యొక్కయు సమావేశములు నెం: 10/11, తంబుచెట్టి వీధి, మద్రాసు-1 నందు, జరుగుననియు, అప్పటికి కంపెనీ డైరెక్టరుకు సంబంధించిన పనులు జరిగిన విధము, కంపెనీ ఆస్తులు విక్రయించబడిన విధము తెలుపు లెఖలు వారి ముందు వుంచుటకు, లిక్విడేటర్లు యేవైన తెలుపు విషయముల వివరములు వినుటకు, ఇన్‌స్పెక్షన్ కమిటీవారి తీర్మానముద్వారా కంపెనీ యొక్కయు, లిక్విడేటరు యొక్కయు పుస్తకములు, లెఖలు, పత్రములు పరిశీలించవలసిన విధానము నిర్ణయించుటకున్ను చర్యలు తీసికొనబడునని యు తెలుపడమైనది.

సి. రామకృష్ణ, అడ్వకేటు, నెల్లూరు.
మద్రాసు, 15-4-64 || వి. రామన్ అనన్, మద్రాసు వాలంటరీ లిక్విడేటర్లు.

క్రీడారంగం

టోకియో ఒలింపిక్స్‌కు భారత వెయిట్‌లిఫ్టర్‌లు

ఈశ్వరరావు, ఎల్. కె. దాస్‌ల ప్రతిభ

బొంబాయి, మే 7: టోకియోలో ప్రపంచం ఒలింపిక్ పోటీలు జరిగే తరుణంలోనే ఆసియా వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌పోటీలు కూడా నిర్వహించడానికి నిర్ణయం జరిగినందున ఒలింపిక్స్‌కు భారత వెయిట్‌లిఫ్టింగ్ సమాఖ్య ఒక జట్టును పంపే అవకాశాలు ఇనుమడించినట్లు తెలుస్తున్నది.

కలకత్తాలో నిర్వహించిన శిక్షణ కేంద్రంలో మిడిల్ హెవీవెయిట్ తరగతివారికి కనీసార్హత 390 కిలోగ్రాములు పెట్టగా మైసూర్ ప్రతినిధిగావచ్చిన శ్రీ కామి నేని ఈశ్వరరావు 400 కిలోగ్రాములు (880 పౌనులుమించిన మొత్తం బరువు) వరకు చేరుకొన్నారు.

కలకత్తాలో శిక్షణకేంద్రం మే 31 వ తేదీవరకు నిర్వహించబడుతుంది. అప్పుడు భారతప్రతినిధుల ఎన్నికకై ట్రయల్‌పోటీలు జరుగగలవు.

నలుగురు లేక ఆరుగురు వెయిట్‌లిఫ్టర్‌లు భారత ఒలింపిక్‌జట్టులో వుండవచ్చునని కొంటున్నారు.

కలకత్తా కేంద్రంలో వెయిట్‌లిఫ్టర్‌లు మూడు రీతులలోను కలిపి సాధించిన ప్రథమ స్థానం వివరాలు, అంతర్జాతీయ వెయిట్‌లిఫ్టింగ్ సమాఖ్య ఒలింపిక్ పోటీలో పాల్గొనేందుకు నిర్ణయించిన కనీసపు మొత్తం బరువుప్రాతిపదికలోను దిగువ తెల్పబడినవి.

బాంటమ్‌వెయిట్: ఎన్. ఎల్. ఘోష్ (సర్వీసెస్) 302.5 కిలోగ్రాములు (209 కిలోగ్రాములు) (ఒక కిలోగ్రాము 2 1/5 సమానం.)

ఫెదర్‌వెయిట్: ఎల్. కె. దాస్ (రైల్వేస్) – 340 కిలోగ్రాములు (297.5.)

లైట్‌వెయిట్: ఎన్. వి. రావు (రైల్వేస్) – 332.5 కిలోగ్రాములు (345.)

మిడిల్ వెయిట్: ఏ.ఎన్. ఘోష్ (రైల్వేస్) –360 కిలోగ్రాములు (357.5)

మిడిల్ హెవీవెయిట్ – కామినేని ఈశ్వరరావు (మైసూర్) – 400 కిలోగ్రాములు (390).

హెవీ వెయిట్: బల్బీర్‌సింగ్ (ఢిల్లి)–375 కిలోగ్రాములు (402.5).

తిరిగి హైదరాబాద్ మైసూర్ సోకర్‌పోటీ "డ్రా"

అనంతపురం ఫుట్‌బాల్ సెమిఫైనలు

అనంతరం, మే 8: నిన్న సాయంకాలమిక్కడ వినాయకుని గోల్డ్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ రెండవ సెమిఫైనలు హైదరాబాద్ ఎలెవన్‌కు, మైసూర్ ఎలెవన్‌కు తిరిగి (మూడవసారి) జరుగగా అది "డ్రా" అయినది. రెండు జట్లు చెరి ఒకగోలు చేసినవి.

కెన్యా హాకీజట్టు పర్యటన సమాప్తి

న్యూఢిల్లీ, మే 7: కెన్యా హాకీజట్టు జలంధర్‌లో మే తొమ్మిదవతేదీన పంజాబ్‌తను 10, 12 తేదీలలో చండీగఢ్, ఇండోర్‌లలోకు పోటీ చెయ్యవలసివున్నవాటి న్నిని నిలిపివేసి స్వదేశానికి వెళ్లిపోతున్నట్లు హఠాత్తుగా ప్రకటించింది. తమ ఆటగాళ్లలో కొందరికి సెలవులేదని కెన్యావారన్నారు.

చదునుచేసిన తోళ్ల అమ్మకంపై పన్ను

విచక్షణపై సుప్రీంకోర్టుతీర్పు

న్యూఢిల్లీ, మే 7: 1963 వ సంవత్సరపు మద్రాసు అమ్మకం పన్ను (ప్రత్యేక నిబంధనల) చట్టం 2 (1) సెక్షను చెల్లనేరదని సుప్రీంకోర్టు నేడు తీర్పునిచ్చింది. చదును చెయ్యబడిన (డ్రెస్డ్) తోళ్లు, చర్మాల అమ్మకంపై పన్ను లెక్కకట్టడానికి ఈ సెక్షను ఉద్దేశించబడింది.

ఈ నిబంధన చెల్లనప్పుడు చట్టం రెండవ సెక్షనునాని ఇతర నిబంధనలుకూడా అమలు కాజాలవని కోర్టు నిర్ణయించింది. అంచేత రెండవ సెక్షనులోని ఏ నిబంధనమ అమలు పరచవలదని మద్రాసు ప్రభుత్వాన్ని అమ్మకం పన్ను అధికారులను కోర్టువారు ఆదేశించారు.

వెల్లూరు వ్యాపారస్థులు హాజీ అబ్దుల్ షుకూర్ అండ్ కంపెనీ దాఖలు చేసుకొన్న రిట్ పిటిషన్‌ను ఆమోదించిన సందర్భంలో కోర్టుపై నిర్ణయాలకు వచ్చింది. కంపెనీ వారికి పై నిబంధనల క్రింద పన్ను విధించారు. దిగుమతి చెయ్యబడిన ఊరబెట్టిన తోళ్ల, చర్మాలపై విచక్షణ చూపుతున్నారని అర్జీదారు తరఫున వాదించారు. రాష్ట్రంలో ముడి తోళ్లుకొని ఊరబెట్టి అమ్మినవారికంటే కంపెనీవారు హెచ్చుపన్ను చెల్లించవలసి వస్తున్నదనికూడా వాదించారు.

న్యాయమూర్తి శ్రీ రఘునందనరావు తీర్పు ప్రకటించారు.

డాక్టర్ కె. యల్. రావు పర్యటన కార్యక్రమం

న్యూఢిల్లీ, మే 8: కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టర్ కె. యల్. రావు నిన్న ఉదయం బయలుదేరి విమానములో హైదరాబాద్ మీదుగా విజయవాడ వెళ్లారు. 8 వ తేదీన విజయవాడలో మకాం. 9 వ తేదీ రాత్రి కలకత్తా మెయిల్లో బయలుదేరి 10 వతేదీ ఉదయానికి మద్రాసు చేరుతారు. 11 వతేదీ ఉదయం విమానములో త్రివేంద్రము వెడతారు. 11, 12 తేదీలలో దక్షిణ ప్రాంతీయమండలి సమావేశములో పాల్గొని 13 వ తేదీ ఉదయం 9-30 లకు విమానములో బొంబాయి వెడతారు. 14 వ తేదీ సా. 6 గంటలకు బొంబాయి విడిచి రాత్రి 7-45 లకు ఢిల్లీ చేరుకుంటారు.

దక్షిణాదిన కంపెనీల రిజిస్ట్రేషన్

మద్రాసు, మే 7: 1964వ సంవత్సరము మొదటి మూడు నెలల్లో ఆంధ్రప్రదేశ్, కేరళ, మద్రాసు, మైసూరులలో కూడిన దక్షిణ ప్రాంతములో రు 2016.06 లక్షల అనుమతించబడిన పెట్టుబడితో 70 కంపెనీలు రిజిస్టరు అయినాయి.

దీనిలో రు 1745 లక్షల పెట్టుబడితో 15 పబ్లిక్ కంపెనీలు, రు 271.06 లక్షలతో 54 ప్రవేటు కంపెనీలు, లాభాపేక్ష లేని సంఘం ఒకటి వున్నాయి. కొత్తగా రిజిస్టరయిన వానిలో రు 50 లక్షలకు మించి అనుమతించబడిన మూలధనముతో 9 పెద్ద కంపెనీలు వున్నాయి.

రాష్ట్రాల వారీగా మద్రాస్‌లో 8 పబ్లిక్ కంపెనీలు 29 ప్రవేటు కంపెనీలు, కేరళలో 4 పబ్లిక్ 8 ప్రవేటు, ఆంధ్రప్రదేశ్‌లో ఒక పబ్లిక్ 10 ప్రవేటు, మైసూరులో 2 పబ్లిక్ 8 ప్రవేటు కంపెనీలు రిజిస్టరయినాయి. చెల్లించబడిన మూలధనము నివేదిక కాలములో రు 832.82 లక్షలుఅధికమైంది ఈ పెరుగుదల పబ్లిక్ కంపెనీలలో ఎక్కువగా వుంది. రు 42.35 లక్షల చెల్లించబడిన మూలధనముగల 46 కంపెనీలు పని చేయడము మానివేశాయి. వీనిలో 22 కంపెనీలను కంపెనీల చట్టము 560 శక్షన్ క్రింద కొట్టి వేశారు. 24 కంపెనీలు లిక్విడేషన్‌లోకి వెళ్లాయి.

బాయిలర్‌తో బస్సుఢీ

17 మందికి గాయాలు

కలకత్తా, మే 7: నిన్నసాయంత్రం తూర్పు కలకత్తాలో అపీర్ అలీ అవెన్యూలో ప్రభుత్వపు బస్సు ఒకటి రోడ్డుమీదవున్న కలకత్తా ట్రాంవేరారి తారు బాయిలర్‌తో ఢీకొట్టుకున్న కారణంచేత 17 మందికి మరణలవల్ల శరీరాలు బొబ్బలెక్కాయి. వారిలో 15 మంది వెంటనే ఆస్పత్రిలో చేర్చారు.

ఈ బస్సుదక్షిణ కలకత్తాలోవున్న గరియాహాట్‌కు పోతున్నది. దారిలో ఈ ప్రమాదం జరిగింది. బస్సుడ్రైవరు పారిపోయాడు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1-50; సా: 7; ఆంగ్లంలో వార్తలు: ఉ: 8; మ: 1.30; సా: 6; రా: 9.]

ఆదివారం, 10 మే

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)

ఉ. 6—30 సుప్రభాతం 6—45 భక్తి రంజని 6—55 సూక్తి ముక్తావళి 7—15 సంకీర్తనం 7—30 అమరవాణి 7—45 భాన్ సాహెబ్ దిక్షిత్ 8—15 లలిత సంగీతం 8—30 జి. ఎస్. దంతాలే 8—45 పిల్లలకు పాటలు. 9—00 వాతావరణ సూచన.

మ. 12—30 చిత్రజగత్ 1—00 రంగవల్లి 1—40 హిం. వా 2—00 వాతావరణ సూచన 2—10 ఉ. వా 2—20 బాల వినోదం 3—00 వీరపూజ (నాటిక)

సా. 6—00 స్థానిక ప్రకటనలు 6—05) ప్రాం. వా 6—15 ప్రస్తుతాంశం 6—20 నగరవాణి 7—15 స్త్రీయ కవిత (ఉర్దూ) 7—30 అభిజ్ఞుల అభిప్రాయం 7—45 చిత్రసీమ 8—15 ఆం. ప్రసంగం 8—30 భాన్ సాహెబ్ దిక్షిత్ 8—45 ప్రసంగం హిందీ) 8—55 ఆం. ప్రసంగం 9—15 ఉ. వా 9—30 ఢిల్లీ నుంచి రిలే 9—45 బి వరకు 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప
(252.1 మీటర్లు)

విశాఖపట్నం
(322.6 మీటర్లు)

సా. 6—00 నుండి రా. 9—30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6—30 ఎ వరకు 7—45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8—00 ఎ వరకు 8—30 కె. పుష్ప

(42.02 మీటర్లు)

మ. 12—30 ఎ వరకు 2—10 సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ 2—20 ఎవరెస్టు. సా. 6—00 ఎవరెస్టు 6—20 గ్రామస్థుల కార్యక్రమం 7—15 గ్రామస్థుల కార్యక్రమము 7—30 ఎ వరకు 8—30 పుష్పాడి. సంగీతరూపం 8—55 ఎ వరకు 9—15 ఆం. ప్రసంగం 9—25 విరామ సంగీతం 9—30 సంగీతామృతం 10—30 ఎ వరకు 10—35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ. 6—30 శుభోదయం 6—45 భక్తి రంజని 6—55 సూక్తి ముక్తావళి 7—15 ప్రసార విశేషాలు 7—20 సంగీత క్షణ 7—30 అమరవాణి 7—45 త్యాగరాజుకృతి సమామ్నాయం 8—15 ప్రాంజలి 8—30 పాలవెల్లి.

మ. 12—30 దాలిపర్తి పిచ్చయ్యపాలి: నాదస్వరం 1—00 రంగవల్లి 1—40 హిం. వా. 2—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి 3—00 వీరపూజ (నాటిక).

సా. 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాం. వా 6—15 నేటి విశేషం 6—20 గ్రామస్థుల కార్యక్రమం 7—15 గ్రామస్థుల కార్యక్రమము 7—30 వరకు 7—45 ఫిల్మ్ సంగీతం 8—00 ఎస్. వి. జగన్నాథాచార్యులు 8—55 ఆం. ప్రసంగం 9—15 ఆం. కార్యక్రమం 9—25 రికార్డు సంగీతం 9—30 ఆం. ప్రసంగం 9—45 లలిత సంగీతం: వి. సరస్వతి 10—00 దాలిపర్తి పిచ్చయ్య: నాదస్వరం 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)

ఉ. 6—45 మంగళగానం 6—50 నేటి కార్యక్రమ వివరణ 6—55 అరుల్ వాక్కు 7—00 తుదిప్పాడల్‌గల్ 7—15 తమిళంలో వా. 7—30 చిత్రగానం 8—00 మధుర గీతం 8—15 కె. వి. కృష్ణన్.

మ. 12—30 కీర్తనమాల 1—00 హిందూస్థానీ సంగీతం 1—30 గానమంజరి 1—40 హిం. వా 1—50 వాతావరణ సూచన 2—00 త. వా 2—10 మెల్లిసై 2—25 జి. వి. రామన్, బి. వి. లక్ష్మణన్ 2—55 విరామ సంగీతం 3—00 రెండు నాటికలు (తెలుగు).

సా. 5—30 ఎస్. కుప్పుస్వామి 6—05 ప్రాంతీయ సెయిదిగల్ 6—15 సెయిది కురిప్పుగల్ 6—20 గ్రామస్థులకు (తమిళం) 7—15 త. వా 7—30 పర్వతవర్తినీ బాలసుబ్రహ్మణ్యం: వీణ 8—00 ఎస్. కుప్పుస్వామి 8—30 సమితి కార్యక్రమం 8—45 రేడియో వార్తాపాహిని 8—55 విరామ సంగీతం 9—00 వి. రంగనాయకి 9—30 రూపకం (తమిళం) 9—45 సంగీతామృతం 10—30 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)
(211.3, 60.98 మీ.)

ఉ. 6—45 ఎ వరకు 7—15 సంగీత మంజరి 7—30 వయొలిన్ 8—15 ఎవరెస్టు

(211.3, 41.90 మీటర్లు)

మ. 10—45 ఆట విడుపు 11—30 కళారంగం 12—00 హామలె 12—30 సూర్యకాంతి 1—00 వాద్యగోష్ఠి 1—40 గీత మంజరి 2—00 మధుర గీతం 2—10 పాపామలర్ (పిల్లలకు) 3—00 తిరుచ్చివరె

(211.3, 60.98 మీటర్లు)

సా. 5—30 పాశ్చాత్య సంగీతం 6—05 ఎ వరకు 6—20 వాతావరణ సూచన 6—30 కార్యక్రమ వివరణ (తమిళం) 6—35 శ్రీరాజేశ్వరీ రంగనాథన్ 7—15 బ్లాక్‌నెట్, నేటుపు 7—30 ప్రసంగం (తమిళం) 7—45 ఎ వరకు 8—30 పర్వత వర్తినీ (బాలసుబ్రహ్మణ్యం: వీణ 8—55 ఆం. ప్రసంగం 9—15 ఆం. కార్యక్రమం 9—30 ఆం. ప్రసంగం 9—45 పాశ్చాత్యసంగీతం 10—35 ప్రసార సమాప్తి.

రాష్ట్రవార్తలు

సంగీత శిక్షణకు ఆవశ్యకత

ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీ రాజగోపాల్ సూచన

(స్వకీయ విలేఖరి)

విజయనగరం, మే 2

సంగీత శిక్షణకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఒక శాఖ నెలకొల్పడం ఎంతయినా అవసరం అని ఆంధ్ర విశ్వవిద్యాలయపు రిజిస్ట్రార్ శ్రీ ఎమ్. వి. రాజగోపాల్ మొన్న ఇక్కడ ముహారాజా సంగీత కళాశాల వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ అన్నారు. ఇందుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా విశ్వవిద్యాలయం వైస్ — ఛాన్సలర్‌ను తాము కోరి వున్నారు అని కూడా ఆయన వెల్లడించారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి. హనుమంతరాయుడు స్నాతకోపన్యాసం ఇస్తూ "భారతీయుల దైనందిన జీవితంలో సంగీతం ఒక ప్రముఖస్థానం వహించి వుంది. మన హిందూమతంలో కూడా సంగీతానికి ఒక ప్రత్యేక స్థానం వుంది. వీణలేని సరస్వతినికాని, తంబూరాలేని నారదుణ్ణికాని, మురళిలేని కృష్ణుణ్ణిదాని మనం వూహించలేము. సంగీతం మానసికి మంచిన ఆనందానికేగాక శారీరక మంచిన రోగనివారణకి కూడా ఉపయోగపడగలదని పెద్దలు అంటున్నారు. జాతీయ, అంతర్జాతీయ సాంస్కృతికి సమైక్యతసాధించడంలో సంగీతం ఎంతయినా తోడ్పడగలదు అని అన్నారు.

కళాశాలయొక్క ప్రణాళికను శ్రీ వసంతరావు, వెంకటరావుగారు ఆవిష్కరించారు. కళాశాల ప్రధానాధ్యాపకులు శ్రీ డి. భానునారాయణ ఒక వార్షిక నివేదిక, స్పోర్ట్స్‌క్లబ్ కార్యదర్శి శ్రీ డి. ఎస్. ప్రకాశరావు మరొక వార్షిక నివేదిక చదివారు. శ్రీమతి భాగ్యలక్ష్మి పానుమంతరాయుడు బహుమతి ప్రదానం గావించారు.

సమావేశానంతరం కొన్ని సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. "శ్రీకృష్ణ పారిజాతం" అనే నృత్య నాటికను కూచిపూడి యక్షగానం ఫణితిలో ప్రదర్శించారు.

ఉత్తమ నాటకాలు నటులు-నటీమణులు

అనంతపురం పోటీలలో వివరాల ఫలితాలు

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, మే 1: ఆంధ్ర నాటక కళా పరిషత్తు 23వ వార్ష

పరిస్థితి ఇప్పుడు ఇదమిత్థమైన రూపం ధరించిందట

కేంద్రనాయకులతో తమ చర్చలపై అబ్దుల్లా వ్యాఖ్య; ఆయూబ్‌కు హామీ

న్యూఢిల్లీ, మే 7: ప్రధాని శ్రీ నెహ్రూతోను, తదితర రాజకీయ నాయకులతోనూ ఇక్కడ సమాలోచనలు జరుపుతున్న షేక్ అబ్దుల్లా ఈ సాయంత్రం విలేఖరులతో మాట్లాడుతూ, "పరిస్థితి ఇదమిత్థమైనరూపంధరించిందం"టి తెల్పారు.

"మేము ఇప్పుడు గాలిలో మాట్లాడటం లేదు" అని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌కు ప్రవేశంఉండే విధంగా "కాశ్మీర్ లోయకు" కన్‌ఫెడరేట్ ప్రతిపత్తి లభించేటట్లే లక్ష్యంతో నీదు ఏదైనా సూత్రాన్ని చర్చిస్తున్నారా? అని ప్రశ్నించగా "కావచ్చు" అని శ్రీ అబ్దుల్లా ప్రత్యుత్తరమిచ్చారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి తుదిరూపం ఏర్పడేముందు తాము పాకిస్తాన్‌వచ్చి సంప్రదింపులు జరుపగలమని షేక్ అబ్దుల్లా నేడు అధ్యక్షుడు శ్రీ ఆయూబ్‌ఖాన్‌కు ప్రవేశ లేఖలో హామీ ఇచ్చారు.

అధ్యక్షుడు ఆయూబ్ నిన్న తమకు ప్రవేశ లేఖకు సమాధానంగా శ్రీ అబ్దుల్లా ఈ ఉత్తరం వ్రాశారు. కాశ్మీర్ సమస్యకు కుదిరే ఏ పరిష్కారమైనా భారత, పాకిస్తాన్ దేశాలకు కాశ్మీర్ ప్రజలకు ఆమోదనీయం కావాలనీ, అట్లా కానినాడు అది శాశ్వత పరిష్కారం కాజాలదనీ శ్రీ అబ్దుల్లా ఇందులో వివరించారు.

'షేక్ అబ్దుల్లా ఈ లేఖ శ్రీ మొరార్జీ దేశాయ్, ఆచార్య కృపలానీ, ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ గారలను, కొందరు పార్లమెంటు సభ్యులను కలుసుకున్నారు.

ఈ లోగా ప్రధాని శ్రీ నెహ్రూ షేక్ అబ్దుల్లాతో తాము జరిపిన మంతనాలను తమ కాబినెట్ సహచరులకు వివరించినట్లు తెలుస్తోంది.

ఈ సందర్భంలో భారత ప్రభుత్వం వారి ఏమిటో ముగ్గురు సీనియర్ కాబినెట్ మంత్రులు శ్రీయుతులు జి. ఎల్. నందా, టి. టి. కృష్ణమాచారి, లాల్‌బహదూర్ శాస్త్రి ఇటీవల పార్లమెంటులో వివరించనే వివరించారు. అందు ఎట్టి మార్పులేదు.

ఆ విధానంలో మార్పు రావచ్చునని భావించే అవకాశ మేమీలేదని, భారత ప్రభుత్వం తన ప్రాథమిక విధానాన్ని విచనాడదని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు. అయితే ఏదో నా ఒక అంగీకారానికి వచ్చే అవకాశం ఉన్నదేమో పరిశీలించేందు అవసరమనుకున్నంతకాలం శ్రీ అబ్దుల్లాతో మంతనాలు జరుగుతూనే ఉంటాయి.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేటి సాయంత్రం సోవియట్ కాశ్మీర్ రవిన్యూ మంత్రి మీర్ కాసీమ్‌తో సమాలోచనలు జరిపారు.

శ్రీ అబ్దుల్లా విలేఖరులతో మాట్లాడుతూ, తాము కేంద్ర ప్రభుత్వ నాయకులతోనూ, తదితర నాయకులతోనూ "కాశ్మీర్ విషయమేకాక, పెక్కు ఇతర విషయాలు కూడా" చర్చిస్తున్నామని తెల్పారు.

భారతదేశం లౌకిక తత్వానికి విఘాతం కలిగించకుండా, భారత, పాకిస్తాన్ దేశాలలో దేనికీకూడా ఏరాజయం పొందామన్నభావం రానివ్వకుండఉండే పరిష్కారం కాశ్మీర్ ప్రజలకు ఆమోదయోగ్యం కాగలదనీ, అయితే అది వారికి గౌరవ పురస్కృతమైన శాంతిని ఇవ్వాలనీ తాము ఇదివరలో వ్యక్తంచేసిన అభిప్రాయాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

ఎన్నికలు, జనవాక్య సేకరణ ప్రత్యామ్నాయం కాగలుగుతాయా? అని ఒక విలేఖరి ప్రశ్నించారు.

ఈ ప్రతిపాదనలో కొన్ని ఇబ్బందులు ఇన్నాయని శ్రీ అబ్దుల్లా ప్రత్యుత్తరమివ్వగా, కాశ్మీర్ ఇప్పుడు రెండు ముక్కలుగా ఉన్నదనీ, ప్రస్తుతం పాకిస్తాన్ అధీనంలో ఉన్న ప్రాంతంలోగూడా ఎన్నికలు జరపటం ఎలా సాధ్యమో తమకు తెలియటంలేదనీ ఆయన అన్నారు. అంతేకాక ఏ ఎన్నికలైనా నిష్పాక్షికమైన అధికారి పర్యవేక్షణలో జరిగితే తప్ప, న్యాయమైనవిగా భావించే వీలులేదని తెల్పారు.

షేక్ అబ్దుల్లా నేడు పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్‌ఖాన్‌కు ప్రవేశలేఖలో, కాశ్మీర్ సమస్యకు ఏదైనా ఒక పరిష్కారం తుదిరూపం ధరించేముందు, తాము పాకిస్తాన్‌వచ్చి మంతనాలు జరుపగలమని హామీ ఇచ్చారు.

శ్రీ ఆయూబ్‌ఖాన్ నిన్న తమకు ప్రవేశ ఉత్తరాని జవాబుగా శ్రీ అబ్దుల్లా ఈలేఖ వ్రాశారు. న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషనర్‌ద్వారా పంపిన ఈ లేఖ వకలను ఈ సాయంత్రం ఇక్కడ శ్రీ అబ్దుల్లా ప్రతినిధి ఒకరు విలేఖరులకు చదివి వినిపించారు.

భారత, పాకిస్తాన్ దేశాలకు, కాశ్మీర్ ప్రజలకు ఆమోదనీయమైన సరిష్కారాన్ని సూత్రంగా ఒక ప్రతిపాదికను నమకూర్చగల కొన్ని ప్రతిపాదనలను తాము ఇప్పుడు రూపొందిస్తున్నామని శ్రీ అబ్దుల్లా తమ లేఖలో తెలియజేశారు.

ఆ ప్రతిపాదనలు ఇదమిత్థమైన రూపం ధరించిన వెంటనే తాము ఆ వంగతి అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు తెలియజేసి, అయనతో మంతనాలు జరిపేందుకు పాకిస్తాన్ సందర్శించగలమనికూడా శ్రీ అబ్దుల్లా తమ లేఖలో పేర్కొన్నారు.

జయమార్తాండుని విషాద మరణం

మైసూరు, మే 6: మైసూరు రాజప్రాసాదానికి చెందిన రాజఏనుగు "జయమార్తాండ" నేడు అతి విషాద పూరితమైన పరిస్థితులలో మరణించింది.

రోజూలాగానే ఇవ్వాళ్ల ఉదయం గూడా ఈ ఏనుగును షికారు త్రిప్పడానికి తీసుకువెళ్లారు. సాహితీ దాన్ని అధిరోహించి "థడి వడక్" రోడ్డు మీదుగా వెడుతున్నాడు. ఇంతలో ఒక బస్సువచ్చగా, దానికి దారి ఇవ్వడానికి గుర్రం రోడ్డుకొనకు వచ్చింది. అక్కడ ఒక విద్యుత్ స్తంభం వుంది. సాహితికి విద్యుదాఘాతం అయి అతను క్రింద పడ్డాడు. కాని గుర్రం ఆ విద్యుదాఘాతంచేత మరణించింది.



మాస్కోలో జరిగిన మే దినోత్సవ కవాతు సందర్భంలో రష్యా తాను ఇటీవల తయారుచేసిన రాకెట్లు ప్రదర్శించింది. భూమినుంచి ఆకాశానికి వెళ్లే ఈ జంట రాకెట్లు ఒక్కొక్కటి 30 అడుగుల పొడవు ఉన్నాయి. వీటికి ముందువెనుక పెద్దపెద్ద రేకులు ఉన్నాయి.

అబ్దుల్లాను మండలికి ఆహ్వానించాలనే పాక్ సూచనకు భారత్ తిరస్కృతి

ముందు దురాక్రమణను ఖాళీచేయించటం అవసరమని చాగ్లా విస్పష్టప్రకటన

'కాశ్మీర్‌పై మధ్యవర్తి పరిష్కారానికి వీల్లేదు'

సమితి కార్యాలయం (న్యూయార్క్), మే 8:

కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణ విషయమై భద్రతామండలి ముందు తనను తాను ప్రశ్నించుకొనవలసి ఉన్నదనీ యీ పని జరిగేవరకు కాశ్మీర్ పరిస్థితిని గురించిన ప్రధానాంశాలను ఆకళింపు చేసుకొనజాలదనీ భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఎం. సి. చాగ్లా, నిన్న మండలిసమావేశంలో హెచ్చరించారు.

మండలి ముందు ప్రసంగించటానికి షేక్ అబ్దుల్లాను ఆహ్వానించాలన్న పాకిస్తాన్ సూచనను భారత ప్రభుత్వం ఎంతమాత్రం ఆమోదించదన్నారు.

పాకిస్తాన్ దురాక్రమణవల్ల కళ్లమూసుకొని వ్యవహరిస్తున్న యీ వైఖరి, పాకిస్తాన్ మిత్రులు, మండలిలో ప్రదర్శిస్తూ వచ్చిన ఆలస్యత్వము, యీ సమస్య పరిష్కారానికి పెద్ద ప్రతిబంధకంగా తయారైనారని ఆయన అన్నారు.

బయటివారి ప్రమేయంలేకుండా ప్రత్యక్ష సంప్రదింపులద్వారా మాత్రమే భారత, పాకిస్తాన్ విభేదాలు పరిష్కారం కాగలవని నొక్కివక్కాణించారు.

పెకింగ్ దురాక్రమణను ప్రతిఘటించటానికి, చైనీయులబారినుంచి లడఖ్‌ను రక్షించుకోటానికి కాశ్మీర్ భారత అంతర్భాగంగా ఉండటం ఆవశ్యకమన్నారు.

షేక్‌అబ్దుల్లాకు మండలి ముందుకు ఆహ్వానించాలన్న పాకిస్తాన్ సూచనను వ్యతిరేకించి, ఆ ప్రతిపాదన భారత ప్రభుత్వానికి ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని శ్రీ చాగ్లా స్పష్టంచేశారు.

బొత్తిగా అర్థంలేని సూచనగా దానిని అభివర్ణిస్తూ, "అబ్దుల్లా భారతపౌరుడు కాశ్మీర్‌లో ఆయనకు చాలామంది అనుయాయులు ఉన్నారనే నేను అనుకుంటున్నాను. ఇతర పౌరునిమాదిరి. తనప్రధానమంత్రివద్దకు వెళ్లేహక్కు ఆయనకు ఉంది. కాశ్మీర్‌లో రాజకీయ, పరిపాలనాయంత్రాంగంలో ఎలాంటి మార్పులు చేయాలో ప్రధానికి ఆయన నివేదించుకోవచ్చు అయితే యీ అన్నిటికంటె ముఖ్యంగా ఆయన మామూలు పౌరుడు. మండలి ముందున్న పార్టీలు భారత పాకిస్తాన్‌లు రెండే అలాంటప్పుడు తమ తమ అధికార ప్రతినిధివర్గాలద్వారా మండలిముందు నిలబడేహక్కు వాటికిమాత్రమే ఉంది. తన ప్రతినిధివర్గంలో ఎవరెవరు ఉండాలని నిర్ణయించటం, కేవలం భారతదేశానికి సంబంధించిన విషయం," అని శ్రీ చాగ్లా విశదం చేశారు.

ఈ వివాదంలో యింకో మూడవవ్యక్తిని ప్రవేశపెట్టటానికి పాకిస్తాన్ సాగిస్తున్న యత్నాలను ఉదహరించి పైనుంచి బలవంతంగా విధించబడే పరిష్కారంవల్ల ఏమాత్రం ప్రయోజనం ఉండదన్నారు. 'భారత పాకిస్తాన్ హోంమంత్రుల మధ్య యిదివరకే ప్రారంభమైన చర్చలను భద్రతామండలి గమనించి, యీ చర్చలు జయప్రదంగా ముగియగలవన్న ఆశాభావాన్ని మండలి వ్యక్తం చేయాలి. ఈ చర్చల వల్ల సత్ఫలితం ఉభయదేశాలూ సమతాసామరస్యం సిద్ధించగలదనిగూడా వ్యక్తపరిచాలి. అలాంటి సమరస వాతావరణం నెలకొల్పబడ్డప్పుడే పాకిస్తాన్‌తో మాట్లాడే విషయాలను గురించి చర్చించటం సాధ్యం అవుతుంది' అన్నారు.

దీర్ఘ రోగం

కాశ్మీర్‌సమస్య గనుక పరిష్కారమైతే, భారత, పాకిస్తాన్‌మధ్య ప్రవేశించబడ్డ ఇక్కట్టు యావత్తూ మాయమవుతుందన్న పాకిస్తాన్ ప్రతినిధి వర్గనాయకుడు శ్రీ జుల్ఫికార్ అలీభుట్టో సూచనను శ్రీ చాగ్లా తిరస్కరించారు. కాశ్మీర్ అనేది రోగలక్షణం గాని వ్యధంగా జాడ్యం ఎంతమాత్రం కాదన్నారు. ఈ జాడ్యం, చాలా లోతుగా వేళ్లు నాటుకొని, భారత పాకిస్తాన్‌ల కోరికమత ప్రయుక్త విధానాలనుంచి పాటమరించింది. యా పరిస్థితి లో ఉండటంకోసం, పాకిస్తాన్, మతావేశాన్ని ప్రాధాన్యాన్ని నిలుపుకుంటూ ఉండటం అవసరం. పాకిస్తాన్‌నుంచి

ముఖ్యంగా గత కొద్దిమాసాలుగా అల్పసంఖ్యాకులు తండోపతండాలుగా భారతదేశానికి వచ్చినందువల్లనూ భారతదేశానికి వచ్చినవారిలో ఎక్కువ శాతం పాకిస్తాన్ యత్నించిందనిగూడా ఆయన చెప్పారు. జకార్తా సమావేశంలో పాకిస్తాన్ ఆడిన నాటకాన్నిగూడా ఆయన యిక్కడ ఉటంకించారు. జకార్తాలో చైనా మరికొన్ని దేశాలతో ముడాకట్టే ఆసియా దేశాలో రష్యా, మలేషియాలకు స్థానంలేకుండా చేయటానికి పాకిస్తాన్ ఆడిన కపటనాటకాన్ని శ్రీ చాగ్లా, మండలి దృష్టికి తెచ్చారు. కమ్యూనిజాన్ని ప్రతిఘటించటానికి ఆయుధాలు కావాలనిచెప్పి అమెరికావద్ద ఆయుధాలు స్వీకరిస్తూ, మళ్లీ అదే సమయంలో భారత్‌మీద దండెత్తటానికి చైనాను ఎక్కదీస్తున్న తంతును భారత ప్రతినిధి కడిగివేశారు.

ఇప్పటికి నా కాశ్మీర్‌కు సంబంధించిన ఇండియా పాకిస్తాన్, ప్రాథమికమైన అంతర్జాతీయ ధర్మసూత్రాలను పాటించి, తాను పీఠం పెట్టుకొని బైఠాయించటానికి ఎంతమాత్రం హక్కులేని అక్రమిత కాశ్మీర్ ప్రాంతంనుంచి నెట్టివేసిన తరువాత కాశ్మీర్ ప్రతిపత్తిని గురించి, భారత్‌తో చేరిపోవటంలోని ధర్మ మీమాంసనుగురించి తీరుబడిగా చర్చించుకోవచ్చు" అన్నారు. అసలు సమస్యలోని యీ అంశంపై మండలి తన దృష్టిని కేంద్రీకరించకుండా యితర విషయాలపై దృష్టి మళ్లించేవరకు కాశ్మీర్ పరిస్థితికి సంబంధించిన ప్రాతిపదిక విషయాలను మండలి అవగాహన చేసుకోలేదు'అని శ్రీ చాగ్లా స్పష్టం చేశారు.

పాక్ గాలివాటపు ఎత్తులు

తరువాత శ్రీ చాగ్లా, పాకిస్తాన్ అవకాశవాదాన్ని గాలివాటపు ఎత్తులను విశితంగా ఖండించారు. అంతర్జాతీయ రంగంలో, 'కుక్కలంతో పోరాడుతూ, కుందేళ్లతో పరుగు తీసే' పాకిస్తాన్ ప్రదర్శనను మండలి దృష్టికి మరొకసారి తెచ్చారు. సీటో (మధ్యాసియా, పాకిస్తాన్‌ల కూటమి) సెంటో (మధ్యాసియా, పాకిస్తాన్‌ల కూటమి) లలో అనాసక్తంగా ఒక పాదం ఉంచుతూ, రెండవ పాదాన్ని చైనా శిబిరంగా గట్టిగా పాతటానికి పాకిస్తాన్ యత్నించిందనిగూడా ఆయన చెప్పారు. జకార్తా సమావేశంలో పాకిస్తాన్ ఆడిన నాటకాన్నిగూడా ఆయన యిక్కడ ఉటంకించారు. జకార్తాలో చైనా మరికొన్ని దేశాలతో ముడాకట్టే ఆసియా దేశాలో రష్యా, మలేషియాలకు స్థానంలేకుండా చేయటానికి పాకిస్తాన్ ఆడిన కపటనాటకాన్ని శ్రీ చాగ్లా, మండలి దృష్టికి తెచ్చారు. కమ్యూనిజాన్ని ప్రతిఘటించటానికి ఆయుధాలు కావాలనిచెప్పి అమెరికావద్ద ఆయుధాలు స్వీకరిస్తూ, మళ్లీ అదే సమయంలో భారత్‌మీద దండెత్తటానికి చైనాను ఎక్కదీస్తున్న తంతును భారత ప్రతినిధి కడిగివేశారు.

ఇప్పటికి నా కాశ్మీర్‌కు సంబంధించిన ప్రాథమిక అంశాలను పరిశీలించి, ఆరంభంలో భారతదేశం, మండలికి నివేదించుకున్న కష్టాన్ని నివారించవలసినదిగా శ్రీ చాగ్లా కోరారు.

షేక్‌అబ్దుల్లా యితర భారతీయ నాయకులు చేసివున్న ప్రసంగాలనుంచి శ్రీ భుట్టో సుదీర్ఘంగా ఉదహరించిన భాగాలను ప్రస్తావించి, భారతదేశంలో అనుమతించబడుతున్న పూర్తి వాక్స్వాతంత్ర్యాన్ని యిది నిరూపిస్తున్నదన్నారు. కాశ్మీరీల స్వయంనిర్ణయ హక్కు కోసంఎంతోప్రహసనాలాడిపోతున్న పాకిస్తాన్‌లో అది మృగ్యమని భారతప్రతినిధి వివరించారు. షేక్‌అబ్దుల్లా విడుదలను ఉదహరిస్తూ కాశ్మీర్‌లో బహిరంగ తిరుగుబాటు చెలరేగిందన్న శ్రీ భుట్టో ఆర్భాటం ఎంత బూటకమో నదీ అదివరూపిస్తుందన్నారు. కాశ్మీర్‌లో ఈనాడు అలాంటిదేమైనా నిజంగా సంభవిస్తే షేక్‌అబ్దుల్లాను విడుదల చేయటంద్వారా కొత్తచిక్కును కొనితెచ్చిపెట్టుకోటానికి ఏ ప్రభుత్వమైనా పూనుకుంటుందా? అని ఆయన ప్రశ్నించారు. ఏమైనప్పటికి 1947 నుంచి 1949 మధ్య కాశ్మీర్ చేరిక విషయమై 'అబ్దుల్లా స్వతంత్ర అభిప్రాయం ఏవిధంగా ఉన్నాయి? అనిగూడా శ్రీ చాగ్లా ప్రశ్నించారు.

చైనాముప్పు

ఇప్పుడు ఈ మొత్తం సమస్యను మార్చివేసిన ప్రధానమైన విషయం, భారతదేశంపై చైనా దండయాత్రగా శ్రీ చాగ్లా యింతకు ముందు పేర్కొన్నారు. చైనా, 75 వేల చదరపు మైళ్ల కాశ్మీర్ ప్రాంతాన్ని అక్రమంగా అక్రమించిందనీ, పాకిస్తాన్ యింకో రెండువేల చదరపుమైళ్ల కాశ్మీర్ భూభాగాన్ని చైనాకు దానం చేసిందని ఆయన చెప్పారు.

భారత్ రక్షణకు కాశ్మీర్ ఆవశ్యకత

చైనా ఆక్రమించిన ప్రదేశాన్ని పునస్వాధీనం చేసుకోటానికి మాత్రమే కాకుండా, చైనా ఉత్తరోత్తర దాడిచేయకుండా ప్రతిఘటించటానికిగూడా కాశ్మీర్, భారత్‌కు ఎంతో అవసరమని శ్రీ చాగ్లా విపులీకరించారు. కాశ్మీర్‌ను ఈశాన్యంగాఉన్న లడఖ్‌ను చైనా ముప్పునుంచి రక్షించటం, కాశ్మీర్ ద్వారా తప్ప యింకోమార్గంగూడా అసాధ్యం అన్నారు.

పాక్ సామ్రాజ్యవాద వైఖరి

ఒకచోట, వలస విధానాన్ని వ్యతిరేకించే దేశంగాను, ఆసియా సభ్యదేశంగాను, నటిస్తూ, మరొకవైపున పోర్చుగల్‌తో దౌత్య, వాణిజ్య, తదితర సంబంధాలను కొనసాగిస్తున్న పాకిస్తాన్ వైఖరిని శ్రీ చాగ్లా అవహేళనచేశారు. దక్షిణాఫ్రికా, పోర్చుగీస్ ప్రభుత్వాలతోకొనసాగిస్తున్న వ్యాపారసంబంధాలను, సూయజ్ ప్రవేశించిన యీ పాకిస్తాన్ ప్రదర్శించిన సామ్రాజ్య అనుకూల విధానాన్ని అయన తెగనాడారు. అసలు, సామ్రాజ్యవాదంనుంచే పాకిస్తాన్ ఉద్భవించిందన్నారు.

పాకిస్తాన్ మరో విషయాన్ను అనుష్ఠిస్తున్నదనిగూడా శ్రీ చాగ్లా చెప్పారు. జాతివివక్షణను, దీనికి పెద్దతేడా లేదన్నారు.

'మూగమనసులు' చిత్రానికి రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌వద్ద 'మెరిట్ సర్టిఫికెట్' స్వీకరిస్తున్న ప్రసిద్ధ సినీనటి కుమారి జమున.

ఈ యేడాది చక్కెర ఉత్పత్తి

26 లక్షల టన్నులు ఉండగలదని థామస్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 7: చక్కెర ఈ యేడాది 26 లక్షల టన్నులు ఉత్పత్తి కాగలదని అనుకొంటున్నట్టు ఆహారమంత్రి ఎ. పి. థామస్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఈ సీజనులో 25 లక్షల టన్నులకు కొంచెం తక్కువగానూ, దరిమిలా అనుబంధ సీజనులో దక్షిణాదిని ఒకలక్ష టన్నుల పెంచిలుకూ ఉత్పత్తి కాగలదని ఆయన వివరించారు.

దేశంలో గల 195 ఫాక్టరీలలో సుమారు 30 మాత్రమే ఇప్పుడు పని చేస్తున్నవనీ, చెరుకు లభించని కారణానే చాలా ఫాక్టరీలు మూసివేయబడినవనీ, ఇది మామూలుగా జరుగుతూండేదేనని కూడా ఆయన అన్నారు.

ప్రాథమిక అంశాలను పరిశీలించి, ఆరంభంలో భారతదేశం, మండలికి నివేదించుకున్న కష్టాన్ని నివారించవలసినదిగా శ్రీ చాగ్లా కోరారు.

షేక్‌అబ్దుల్లా యితర భారతీయ నాయకులు చేసివున్న ప్రసంగాలనుంచి శ్రీ భుట్టో సుదీర్ఘంగా ఉదహరించిన భాగాలను ప్రస్తావించి, భారతదేశంలో అనుమతించబడుతున్న పూర్తి వాక్స్వాతంత్ర్యాన్ని యిది నిరూపిస్తున్నదన్నారు. కాశ్మీరీల స్వయంనిర్ణయ హక్కు కోసంఎంతోప్రహసనాలాడిపోతున్న పాకిస్తాన్‌లో అది మృగ్యమని భారతప్రతినిధి వివరించారు. షేక్‌అబ్దుల్లా విడుదలను ఉదహరిస్తూ కాశ్మీర్‌లో బహిరంగ తిరుగుబాటు చెలరేగిందన్న శ్రీ భుట్టో ఆర్భాటం ఎంత బూటకమో నదీ అదివరూపిస్తుందన్నారు. కాశ్మీర్‌లో ఈనాడు అలాంటిదేమైనా నిజంగా సంభవిస్తే షేక్‌అబ్దుల్లాను విడుదల చేయటంద్వారా కొత్తచిక్కును కొనితెచ్చిపెట్టుకోటానికి ఏ ప్రభుత్వమైనా పూనుకుంటుందా? అని ఆయన ప్రశ్నించారు. ఏమైనప్పటికి 1947 నుంచి 1949 మధ్య కాశ్మీర్ చేరిక విషయమై 'అబ్దుల్లా స్వతంత్ర అభిప్రాయం ఏవిధంగా ఉన్నాయి? అనిగూడా శ్రీ చాగ్లా ప్రశ్నించారు.

అమ్మకమునకు సిద్ధముగ ఉన్నవి

1. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ V. G. S. గోల్డెన్ గైడ్ 1964-65. ... రు. 3/-
2. రైల్వేసర్వీస్ కమిషన్ గైడ్ రు. 5/-

పోస్టేజి అదనం – రు. 1/-

వివరములకు:

V. G. S. పబ్లిషర్సు,

అమలాపురం (తూ॥గో॥ జిల్లా)

PRABHAT.

పండిత

డి. గోపాలాచార్యులవారి

ఓం వామృతం

ఆరోగ్యానికి బలానికి

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్

మదరాసు-17

భారతి

మేనెలసంచిక

వైవసూత్రము—శ్రీమతి ఎస్. సుందరమ్మ

ఎత్తుపల్లాలు—శ్రీ విహారి శ్రీ శాలివాహన

సత్కారునికథ ఔచిత్యము—శ్రీ నోరి నరసింహశాస్త్రి

షేక్స్పియర్ వ్యక్తిత్వము—శ్రీ ఎఫ్. సి. బౌలట్

ఒక్కవినతి—శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు

ఘనసైలోదంతం—శ్రీ జి. ఆర్. వర్మ

సన్నయభారతము- రాజరాజు—శ్రీ జె. దక్షిణామూర్తి

క్రోధి రెట్టనిజోస్యం—శ్రీ ఎక్కిరాల వేదవ్యాస

సాహిత్యచరిత్రలు విమర్శలు—శ్రీ నిడదవోలు వేంకటరావు

ప్రజలు: ప్రభుత్వం—శ్రీ జాన్ స్టూయర్ట్

'నేను కాని నేను'—శ్రీ బొలగంగాధరతిలక్

కళత్రభావము—శ్రీ దివాకర్ల వెంకటసుబ్బారావు

సమానత్వ సిద్ధాంతాలు—శ్రీ లార్డ్ లయనల్ రోబిన్స్

కవిత్వము - సంగీతము—శ్రీ కె. వి. రాఘవాచార్య

వెల రు. 1-0-0.

స్పెషల్ ప్రోగ్రాం

38 రోజులు – కాశి, బదరీ, కాశ్మీరు యాత్ర

21-5-64 తేదీన టూరిస్టు క్యారేజి నెల్లూరినుండి బయలుదేరును.

3 వ తరగతి టిక్కెట్టు భోజనము, కాఫీ, ఫలహారముతో సహా రు. 275/-

కొద్ది సీట్లు మాత్రమే యున్నవి. 50 రూ॥లు పంపిన సీటు రిజర్వు చేయబడును.

క్షేత్రములు:– పూరి, కలకత్తా, గయ, కాశి, అలహాబాద్, అయోధ్య, హరిద్వార్, ఋషీకేశం, బదరీ, కాశ్మీరు, ఢిల్లీ, మధుర, బృందావనం, ఆగ్రా, బొంబాయి, పండరీపురం, నెల్లూరుతో యాత్ర సమాప్తం.

వివరములకు: కె. కన్నయ్య,

శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్, దాడివారి వీధి, నెల్లూరు.

SWASTIK

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు (ప్రాజెక్టు) డిపార్టుమెంటు

టెండరు నోటీసు నెం. 2/64-65

ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు శ్రీ నాగార్జున సాగర్ కెనాల్సు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరువారిచే గుంటూరులో వారి ఆఫీసునందు 5-6-64 సాయంత్రము నాలుగుగంటలవరకు తీసుకొనబడును.

	పనిపేరు	ధరావతు	కంట్రాక్టు కాలపరిమితి	టెండరు షెడ్యూల్ ఖరీదు సేల్సు టాక్సులోనిది
(1)	నాగార్జునసాగర్ కుడికాల్వ మై 51/0 నుండి మై 51/7వరకు త్రవ్వకము పని	రు. 16210	ఒక సంవత్సరము	రు. 22-44
(2)	నాగార్జునసాగర్ కుడికాల్వ మై 48/4 నుండి మై 48/6వరకు త్రవ్వకమువని	1770	ఒక సంవత్సరము	12-76
(3)	నాగార్జున సాగర్ కుడికాల్వ మై 48/7+80 వద్ద అండర్ టన్నల్ నిర్మాణము	6750	ఒక సంవత్సరము	12-24

గమనిక: శ్రీ నాగార్జున సాగర్ కెనాల్సు చీఫ్ ఇంజనీరువారివద్ద రు. 50,000 లంప్‌సమ్ డిపాజిట్‌చేసి నిర్ణీతమైన బాండు వ్రాసినవారు పై నుదహరించిన ధరావతులో 2/5 వంతు మాత్రమే చెల్లించవచ్చును.

2. టెండరు ఫారము ఒక్కొక్క పనికి సేల్సుటాక్సులోనహా పై నుదహరించిన శీర్షికల ప్రకారము సొమ్ము చెల్లించి.....సూపరింటెండింగ్ ఇంజనీరువారి ఆఫీసునుండి 25-5-64 తదుపరి పొందవచ్చును.

3. టెండరు ఫారములకు ధరఖాస్తులు 22-5-64 లోపుగా పంపవలెను.

4. కంట్రాక్టు ఫారం — L. S. లంప్‌సమ్.

5. టెండరు ఫారముల ఖరీదు శ్రీ పే అండ్ అకౌంట్సు ఆఫీసరు నాగార్జున సాగర్ ప్రాజక్టు, మూచర్లవారిపేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోగాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లోగాని చెల్లించి సదరు డిమాండు డ్రాఫ్టు టెండరు ఫారములకొరకు దరఖాస్తుతో పంపవలయును.

(సం) బి. సత్యనారాయణ,

సూపరింటెండింగు ఇంజనీరు.

యస్. యస్. కెనాల్సు సర్కిలు, గుంటూరు-4.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

మద్రాసు సెంట్రల్‌లో డిపార్టుమెంటువారిచే నడుపబడుచున్న రిఫ్రెషుమెంటు రూములకు & డైనింగుబండ్లకు ఈక్రింది సరకులు సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు (కేటరింగు), దక్షిణ రైల్వే, మద్రాసు-3 వారిచే కోరబడుచున్నవి.

వస్తువు పేరు	కాంట్రాక్టు కాలపరిమితి	చెల్లించవలసిన ధరావతు సొమ్ము: 6నెలలకు మాత్రం టెండరుకోరిన	ఒక సంవత్సరానికి టెండరు కోరిన
ఐటం నెం. I: బంగాళా దుంపలు, ఉల్లిపాయలు, టెంకాయలు	జూన్ 64నుంచి 6 నెలలకు లేక సంవత్సరమునకు	రూ. 355/-	రూ. 700/-
ఐటం నెం. II: గుడ్లు	జూలై 64నుంచి 6నెలలవరకు లేక ఒక సంవత్సరానికి	210/-	425/-
మాంసము	-డిటో-	260/-	520/-
కోడి మాంసము	-డిటో-	50/-	120/-

గమనిక: 1. టెండరుదారులు 6 నెలలకు, ఒక సంవత్సరమునకు కాంట్రాక్టు తాలూకు ధరలను వేరువేరుగా తెలుపవలయును.

2. రైల్వే అడ్మినిస్ట్రేషనుచే కంట్రాక్టులు నిర్ణయించబడి 6 నెలలకుగాని లేక 1 సంవత్సరమునకుగాని యివ్వబడును. కాంట్రాక్టు ఆరంభమగు ఖరారు తేదీని కాంట్రాక్టు యిచ్చునపుడు తెలియజేయబడును.

టెండరు ఫారములు అమ్మబడు ఆఖరు తేదీ: 20-5-64 మ॥ 3 గంటలు.

చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, మద్రాసు-3 వారికి ఎర్నెస్టు సొమ్ము చెల్లించుటకు ఆఖరు తేదీ: 22-5-64 మ॥ 3 గంటలు.

టెండర్లు దాఖలుచేయుటకు ఆఖరు తేదీ: 25-5-64 మ॥ 3 గంటలు.

టెండరు ఫారములు (ఇతరులకు మార్చరాదు) కావలసినవారు చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు-3 వారికి పై తెలిపిన రెండు ఐటములకు వేరువేరుగా రు. 5/- వంతున స్వయంగానగాని లేక మనియార్డరుద్వారా మాత్రమేగాని చెల్లించి, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు (కేటరింగు), దక్షిణరైల్వే, మద్రాసు-3 వారివద్దనుండి పొందవచ్చును.

ఇతర వివరములు టెండరు డాక్యుమెంట్లలో చూచుకొనవచ్చును.

మద్రాసు-3
2-5-64

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

మీ కలల పంట కాస్సెల్స్ ఫ్యాన్!



మేమంతా కాస్సెల్స్ ప్రేమికులం

అమ్మకందారు:

కాస్సెల్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్

లక్డీకాపూల్ రోడ్, హైదరాబాద్

Kerala BE-159 78

గంటల పంచాంగం

శ్రీ క్రోధి నం॥ నిజజ్యైష్ఠ బ॥ ద్వాదశి
1964 సం॥ మే 9 శనివారం
శు॥ ద్వాదశి ప. 12-11; ఉత్తరాభాద్ర ఉ. 7-46; వర్జ్యం సా. 6-48 ల 8-16 కు.
బ॥ త్రయోదశి మే 10 ఆదివారం
అ॥ త్రయోదశి ప. 9 22; రేవతి ఉ. 5-50; అశ్విని తె. 3-25; వర్జ్యం రా. 11-48 ల 1-14 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మవథములు కైలాస్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ నిజజ్యైష్ఠ బ॥ ద్వాదశి
శనివారం

కాశ్మీర్ చర్చ

కాశ్మీర్ సమస్యపై భద్రతా మండలిలో మొన్న 5 వ తేదీన తిరిగి చర్చ ప్రారంభిస్తూ పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో, షేక్ అబ్దుల్లాను మండలికి పిలవనందూ సేనే సూచన మినహా అసలు సమస్యా పరిష్కారానికి దోహదమయ్యే విషయమేదీ చెప్పలేదు. ప్రసంగమంతా పాడిందే పాటగా పాత పాటలను, బెదిరింపులను ఏకరవు పెట్టడంతోనే సరిపోయింది. ప్రభుత్వాలకు సంబంధించిన వివాదంలో ఒక ప్రైవేటు పౌరుని ప్రవేశం అక్రమమని తెలిసి కూడా అబ్దుల్లాను ఆహ్వానించాలని పాకిస్తాన్ మంత్రి కోరారంటే, ప్రచారం రీత్యా ఏదో సాధించవచ్చని వేసిన ఎత్తుగడే కాబట్టి దాని కోట్టే విలువ ఇవ్వాల్సిన పని లేదు.

ఇక అసలు సమస్యకు సంబంధించి శ్రీ భుట్టో, సమితి కాశ్మీర్ ఉపసంఘం తీర్మానాలను ఏకపక్ష నిర్ణయంగా త్రోసిరాజనలేదు; సమితి నిత్యణీకరించలేదు; అలా చేసివున్నట్లయితే ఇప్పుడీ చర్చలో పాల్గొనవలసిన అగత్యం వుండేదే కాదు. భారత దేశం సమితి తీర్మానాలనుఎంతవరకు ఖాతరుచేసింది అన్నది సమస్య కానేకాదు. ఈ తీర్మానాలను పాకిస్తాన్ ఏమాత్రం గౌరవించింది; ఇవి అమలు జరగడానికి తన వంతు బాధ్యత ఎంతవరకు నిర్వర్తించింది అన్నదే అసలు సమస్య. కాశ్మీర్ పై పాకిస్తాన్ దురాక్రమణ జరిపిందని, ఆ దురాక్రమణను అంతంచేయడానికి తోడ్పడాలని భారతదేశం 16 ఏళ్ళ క్రితం భద్రతామండలికి వెళ్లింది. సమితి కాశ్మీర్ ఉప సంఘం తీర్మానాల ప్రకారం ముందు పాకిస్తాన్ కాశ్మీర్‌లో దురాక్రమణ చేసిన ప్రాంతంనుండి వైదొలగాలి; ఆ తరువాత 'జన వాక్యం' అమలు జరగాలి. ఇందులో మొదటిది అంటే కాశ్మీర్ నుంచి పాకిస్తాన్ వైదొలగడం ఈ నాటికీ జరగలేదు. పైగా ఈ 16 ఏళ్ల బట్టి దురాక్రమణదారుగా అక్కడ తిష్టవేయడమేగాక సరిహద్దు ఒప్పందం పేరిట తన దురాక్రమణ క్రింద ఉన్న కాశ్మీర్ భూభాగంలో 2 వేల చ॥ మైళ్లు చైనాకు దానం చేసింది. అంటే సమితి తీర్మానాలు అమలు కాకుండా చేసింది, యథాస్థితిని కూడా పాటించకుండా కాశ్మీర్ సరిహద్దులను ఇష్టం వచ్చినట్లు మార్చి, ఏకపక్ష నిర్ణయంగా సమితి కాశ్మీర్ ఉపసంఘం తీర్మానాలను త్రోసి రాజన్నదే పాకిస్తానే నని ఇందవల్ల స్పష్టమౌతోంది. 'స్వయం నిర్ణయాధికారం జమ్మూ కాశ్మీర్ ప్రజల జన్మ హక్కు అని శ్రీ భుట్టో పునశ్చరణ చేశారు. నిజమే. ఈ హక్కు తమ ఆక్రమణ క్రింద వున్న కాశ్మీర్ ప్రాంతం ప్రజలకు కూడా ఉన్నట్లే గదా! భారత సమాఖ్యలోని కాశ్మీర్ లో మూడుసార్లు వయోజన ఓటింగ్ పద్ధతిపై స్వేచ్ఛగా ఎన్నికలు జరిగి ప్రజాభిప్రాయం ఏమిటో స్పష్టంకాగా పాక్ ఆక్రమిత ప్రాంతంలో—ఆ మాటకు వస్తే పాకిస్తాన్‌లో కూడా — ఒక్కసారైనా ఎన్నికలు జరగలేదే! అటువంటప్పుడు స్వయం నిర్ణయాధికారాన్ని ప్రజల జన్మ హక్కును గురించి మాట్లాడే అధికారం నియంతలుగా పాలించేవారికి ఎక్కడ ఉంది?

ఇప్పటికైనా పాకిస్తాన్ తన దురాక్రమణను అంతా మొందించి కాశ్మీర్ నుంచి వైదొలగడానికి సిద్ధంగా ఉందా? లేదు. కాబట్టే సమితి కాశ్మీర్ ఉప సంఘం తీర్మానాలు ఇప్పటి పరిస్థితిలో అమలుపరచతగినవిగా లేవని భారతదేశం వాదం. అదిగాక గత 16 ఏళ్ళలో భారత యూనియన్‌లో, కాశ్మీర్ ఆర్థికంగా, రాజకీయంగా స్థిరపడి ఎంతో పురోభివృద్ధిసాధించింది; భారత దేశంలో లౌకిక ప్రతిపత్తికి ప్రత్యక్షచిహ్నాంగా వుంటోంది కాగా మత ప్రాతిపదికపై ఏర్పడిమతోన్మాదంతో కొట్టుకులాడే పాకిస్తాన్ కోర్కెను మన్నించి, జనవాక్యం పేరిట కాశ్మీర్‌లో అంతా తలక్రిందులు చేసి కల్లోలం తెచ్చిపెట్టాలనడం భావ్యం కాదు. శాంతి-సామరస్యాన్ని కాంక్షించేవారెవరూ ఈకోర్కెను మన్నించలేరు.

కాశ్మీర్ సమస్యాపరిష్కారానికి భద్రతామండలితో తోడ్పడగలగాలంటే, వెనుకటి తీర్మానాలను పునరుద్ఘాటించి ప్రయోజనం లేదు. ఈ వివాదానికి మూలకారణం పాకిస్తాన్ దురాక్రమణే గాబట్టి దాన్ని అంతమొందించేందుకు యత్నించాలి; అది చేతకానప్పుడు వ్యర్థమైన చర్చలద్వారా లేనిపోని దుమారం రేపక, భారత పాకిస్తాన్లు రాజకీయమైన ఒప్పందానికి వచ్చేట్లుగా తన జోక్యం విరమించుకోవాలి. కాని దురదృష్టవశాత్తు, సైనిక రాజకీయ ప్రయోజనాలదృష్ట్యా ఆంగ్లో-అమెరికన్ వర్గం పాకిస్తాన్ ఆడించి నట్లల్లా ఆడుతుండటం చేత, భారతదేశం రాజకీయ పరిష్కారానికి సిద్ధమైనా అది సాధ్యపడటం లేదు. పాశ్చాత్య రాజ్యాలు తమ ధోరణి మార్చుకోగలిగితే, భారత ప్రజల స్నేహ సద్భావాలను నిలబెట్టుకోగలగడమే గాక కాశ్మీర్ సమస్యాపరిష్కారానికి ఎంతో తోడ్పడినవవుతాయి.

పంచదార పరిశ్రమ

భారతదేశం చెరకు పుట్టుక స్థానమైనా ఈ శతాబ్దం ప్రారంభంవరకు తెల్లపంచదార ఉత్పత్తికి ఆధునిక పంచదార పరిశ్రమను నెలకొల్పే ప్రయత్నాలు జరగలేదు. 1962 లో కోయంబత్తూరు చెఱకు ఉత్పత్తి సంస్థను నెలకొల్పటంతో ఈ పరిశ్రమకు పునాదులు లేచాయి. 1932లో ఈ పరిశ్రమకు రక్షణ యివ్వబడింది.

1930—31 లో చెఱకుపంట క్రింద ఉన్న ప్రాంతం 29 లక్షల ఎకరాలు. 1936—37లో ఈ సంఖ్య 45 లక్షల ఎకరాలకు పైగా పెరిగింది. ఈ పరిశ్రమకు రక్షణ యివ్వబడకముందు 29 ఆధునిక పంచదార ఫ్యాక్టరీలు ఉండేవి. వాటి సంఖ్య 1932—33లో 57కు, 1933—34లో 112కు 1934—35లో 130కు, 1935—36ల 137కు పెరిగింది. 1931—32లో పంచదార ఉత్పత్తి 1.58 లక్షల టన్నులు. అది 1939—40లో 12 లక్షల టన్నులకు పెరిగింది. బిహ్లటికది రికార్డు ఉత్పత్తి. తర్వాతి సంవత్సరాలలో ద్వితీయ ప్రపంచ యుద్ధంవల్ల ఏర్పడిన పరిస్థితుల మూలాన దాదాపు ఎటువంటి అభివృద్ధి జరగలేదు. పంచదార ఉత్పత్తి దాదాపు 10 లక్షల టన్నుల వద్దనే ఉండిపోయింది. కంట్రోలు ఉన్న ఆ సంవత్సరాలలో ఈ మొత్తం దేశం యొక్క అవసరాలకు సరిపోయేది.

పంచవర్ష ప్రణాళికల క్రింద పారిశ్రామిక, ఆర్థికాభివృద్ధికి, పూనుకోవటంతో మళ్లా ఈ పరిశ్రమకు ప్రోత్సాహం లభించింది. పంచదార పరిశ్రమ ఉత్పత్తిశక్తి మొదటి ప్రణాళిక ప్రారంభసమయంలో సుమారు 16 లక్షల టన్నులు. తృతీయ ప్రణాళికాంతానికి ఉత్పత్తిని 35 లక్షల టన్నుల పెంచుతున్నారు. ఈ కార్యక్రమం క్రింద 73 కొత్త ఫ్యాక్టరీలను లైసెన్సులిచ్చారు. 120 ప్రస్తుత ఫ్యాక్టరీలను విస్తరించనున్నారు. వీటివల్ల ఏటా మరో 17.2 లక్షల టన్నుల దాకా ఉత్పత్తి చేయవచ్చును కొత్త ఫ్యాక్టరీలకు లైసెన్సులివ్వటాన్ని కొన్నాళ్లు నిలిపివేశారు. ఇప్పుడు మళ్లా తొందరలో 8 లక్షల టన్నుల అదనపు ఉత్పత్తి శక్తికి లైసెన్సులు యివ్వబడుతున్నాయి: దేశంలో పంచదార వినియోగం పెరిగిన దృష్ట్యా ఎగుమతి అవకాశాలు, అవసరానికి ఆదుకోవటానికి పెద్దమొత్తం నిల్వలను భద్రపరచవలసియున్న దృష్ట్యా చతుర ప్రణాళికాంతానికి పంచదార పరిశ్రమ ఉత్పత్తి శక్తిని 45 లక్షల టన్నులు, 50 లక్షల టన్నుల మధ్య పెంచటానికి సంకల్పించారు. లైసెన్సులు యివ్వబడిన కొత్త ఫ్యాక్టరీలలో ఇంతవరకు ఏడాదికి మొత్తం సుమారు 12 లక్షల టన్నులను ఉత్పత్తిచేయగల కొన్ని ఫ్యాక్టరీలను స్థాపించారు. మిగతా వాటిని వచ్చే రెండేళ్లలో స్థాపించనున్నారు.

ప్రారంభంలో పంచదార పరిశ్రమ అభివృద్ధి చెందనది. చెరకు సంటుకు తగిన సారవంతమైన నేల కల ఉత్తర భారత ప్రాంతాలలో ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, బీహారుల్లో, తత్ఫలితంగా అక్కడి గ్రామీణార్థిక వ్యవస్థ చెరకుసంటపై అధికంగా ఆధారపడుతూ వచ్చింది. 1956 తరాత కాని పంచదార ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించవలసిన ఆవసరాన్ని దేశం గుర్తించలేదు. ఆ ఏడాది నుండి పంచదార దిగుమతులు పూర్తిగా ఆగిపోయాయి.

యు. పి. కి అగ్రస్థానం

పంచదార ఉత్పత్తిలో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానం వహిస్తుంది. ఇతర ముఖ్య ప్రాంతాలు బీహారు, మహారాష్ట్ర, రెండవ వరుసలో చెప్పుకోవలసిన ప్రాంతాలు పంజాబ్, మద్రాసు, ఆంధ్రప్రదేశ్, మైసూరు.

బెల్లం, ఖండసారి ఉత్పత్తికి సంబంధించినంత వరకు మొత్తంమీద అఖిలభారత ఉత్పత్తిలో ఒక్క ఉత్తరప్రదేశ్‌రాష్ట్రమే 50 శాతానికి పైగా ఉత్పత్తి చేస్తుంది. తర్వాతవచ్చే రాష్ట్రాలు పంజాబ్, మహారాష్ట్ర, మద్రాసు, ఆంధ్రప్రదేశ్, మైసూరు.

దక్షిణప్రాంతాలలో ముఖ్యంగా మహారాష్ట్రలో పంచదార ఉత్పత్తి పెరుగుతున్నది. బెల్లం, ఖండసారి ఉత్పత్తి తగు చున్నది. తత్ఫలితంగా ఒకనాడు తనపంచదార అవసరాలనుకు ఉత్తరభారతపై ఆధారపడిన దక్షిణభారత పంచదార ఉత్పత్తిలో త్వరితగతిని అభివృద్ధిని సాధిస్తున్నది. స్వయంసమృద్ధి దశను దాటుకుని పంచదార మిగిలే దశనుకూడా చేరుకోవచ్చును. బెల్లం, ఖండసారి ఉత్పత్తి విషయంలో అఖిలభారత ఉత్పత్తిలో ఉత్తరప్రదేశ్ బీహారు, వాటా దాదాపుమూరకుండాఉండటమో పెరుగుదల సూచనలు కనబడటమో జరుగుతున్నది. పంచదారఉత్పత్తిలో ఉత్తర, దక్షిణ ప్రాంతాల మధ్య ఉన్న తేడాలు పంచదార పరిశ్రమకు సంబంధించిన ఆర్థిక వ్యవస్థపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతున్నాయి.

పంచదార ఫ్యాక్టరీల స్థాపనలోకూడా మార్పు కనబడుతున్నది. 1950 మందు పంచదార పరిశ్రమలో సుమారు 78 శాతం ఉత్పత్తి శక్తిగల ఫ్యాక్టరీలు ఉత్తరభారత్‌లో ఉండేవి. మహారాష్ట్ర, గుజరాత్‌లో 10 శాతం, తతిమా శాతం ఉత్పత్తి మద్రాసు, కేరళ, మైసూరు, ఆంధ్రప్రదేశ్‌ల్లో ఉండేది. తర్వాత జరిగిన అభివృద్ధి దృష్ట్యా దక్షిణాది రాష్ట్రాలలో, ముఖ్యమహారాష్ట్రలో మరికొన్ని పంచదార ఫ్యాక్టరీలకు లైసెన్సులు యివ్వబడినాయి. అందువల్ల మొత్తం ఉత్పత్తిశక్తిలో ఉత్తరభారత్ ఉత్పత్తిశక్తి 78 శాతంనుండి 58.6శాతానికి తగ్గింది.

చెఱకుఉత్పత్తిదారు స్వంతసహకారపంచదార ఫ్యాక్టరీల సంఖ్య ఇటీవలి సంవత్సరాలలో త్వరితగతిని పెరుగుతూ వచ్చింది. సహకార పంచదార ఫ్యాక్టరీలకు లైసెన్సులు యివ్వటం, ఆర్థిక సహాయాన్ని అందచేయటంలో ప్రభుత్వం అనుసరించిన ఉదాత్త విధానం ఇందుకు కారణం. కొత్తగా లైసెన్సులివ్వబడిన పంచదార ఫ్యాక్టరీలలో సుమారు 75 శాతం సహకార రంగంలోనివి. ప్రభుత్వంఈ విధానాన్నే కొనసాగించనున్నది. పంచదార అఖిలభారత ఉత్పత్తిలో సహకారరంగం ఉత్పత్తి ఇప్పుడు సుమారు 22 శాతం ఉన్నది. మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రారంభం కావటానికి ముందు 1.7 శాతం మాత్రమే.

ఒకేరాష్ట్రంలోని సహకార ఫ్యాక్టరీలు, జాయింట్ స్టాక్ ఫ్యాక్టరీల ఉత్పత్తిని పోల్చి చూస్తేముఖ్యంగా చెఱకు సరఫరాలు తక్కువగా ఉన్న సంవత్సరాలలో, ఇంచుమించు సమానంగా ఉంటున్నది. పంచదార పరిశ్రమలో సహకారరంగం ఇంతకన్నా ఎక్కువ విజయాన్ని సాధించాలంటే ఉత్పత్తిదారు కొన్ని సంవత్సరాలలో బెల్లానికి ఎక్కువ ధరలు ఉన్నప్పుడు తాత్కాలికంగా లాభాలు గడించుకోవాలనేదురాశకులోనుంగకుండ తమ యావత్తు ఉత్పత్తిని తమసంతా సంస్థలకే సరఫరా చేయటం అవసరం.

ఇటీవలి సంవత్సరాలలో పంచదారను సక్రమప్రాతిపదికపై ఎగుమతిచేసే కార్యక్రమం నిజయాన్ని సాధించింది. భారత అభివృద్ధి అవసరాలను కాపాడిన విదేశీద్రవ్యంలో తన వాటాను ఆర్జించటానికి పంచదార పరిశ్రమ ముందుకు వస్తున్నది. దీనికోసం మనం ముడి పంచదార ఉత్పత్తిని ప్రారంభించాల్సి ఉంది.

1962—63లో మొట్టమొదటిసారిగా ముడి పంచదార తగు మొత్తంలో ఉత్పత్తి చేయబడింది. ముడి పంచదార ఉత్పత్తి లో కూడా సహకారరంగం అతి ముఖ్యమైన పాత్రను ధరించింది.

భారత్‌లో పంచదారపరిశ్రమకు సంబంధించిన ఆర్థిక వ్యవస్థ రెండు ముఖ్యాంశాలపై ఆధారపడి ఉన్నది. అవి బెల్లం పంచదార ఉత్పత్తి, బెల్లం, ఖండసారి ఉత్పత్తి. పంచదార ఉత్పత్తిని పెంచటానికి బెల్లం, ఖండసారి ఉత్పత్తిపై పూర్తిగా దీటుబట్టేసే విధంగా వ్యవహరించకపోవటం సంతోషించతగ్గ విషయం. నేటికి సైతం భారత చెఱకు ఉత్పత్తిలో 55 శాతంనుండి 60 శాతం వరకు బెల్లం, ఖండసారి ఉత్పత్తికి వాడుక చేయబడుతున్నది. అందువల్ల ప్రభుత్వం ఈరెండింటిని ఉత్పత్తికిగల పరస్పరసంబంధాన్ని గుర్తించి తనవిధానాన్ని రూపొందించవలసి ఉన్నది.

ప్రభుత్వ విధానం

పంచదార పరిశ్రమలో ముఖ్యంగా ఉత్తర ప్రాంతాలలో అనేక చిన్న ఫ్యాక్టరీలు ఉన్నాయి సత్వరం పునరుద్ధరించి వాటిచేత పొదుపుగా పనిచేయించాలి. ఈ లక్ష్యంతో ప్రభుత్వ సంస్థాన్ని ఏర్పాటుచేసింది. పంచదార ఉత్పత్తి దార్లు, చెఱకు ఉత్పత్తిదార్లు, కార్మికులు వినియోగదార్లు— వీరందరి శ్రేయస్సులను కాపాడటానికి పంచదార పరిశ్రమలో ఇతర పరిశ్రమలలోకన్నా ఎక్కువ సహజీవనం అవసరం. వీరి ప్రయోజనాలు విభిన్నమైనవి. పంచదార పరిశ్రమ విషయంలో ప్రభుత్వం అనుసరించే జాతీయ విధానం, కార్యక్రమం ఒక తుల్యమైన సంతులనానికి దారి ప్రదర్శించాలి. ఈ సమస్యను భారతప్రభుత్వం కొంతకాలంగా పరిశీలిస్తున్నది. ఇటీవల ప్రభుత్వం కొన్ని నిర్ణయాలను ప్రకటించింది. అందులో పంచదార అఖిలభారత విక్రయ మండలిని ఏర్పాటుచేసే ప్రతిపాదన ఒకటి. ఇటువంటి మండలి వినియోగానికి పంచదార పంపిణీ వ్యవహారాలను చూసుకోవటమే కాకుండా, ఎగుమతులు, ఆంతరబంధ విషయాలను కూడా చూసుకుంటుంది. కావాలని కోరితే మండలి బెల్లం, ఖండసారి విక్రయ వ్యవహారాలనుకూడా చూస్తుంది. ఈ మండలి పంచదార, బెల్లం, ఖండసారి పరిశ్రమల మధ్య ఎక్కువ సమన్వయాన్ని సాధిస్తుందని, ఉత్పత్తిదారు, వినియోగదార్లు, దేశంయొక్క ప్రయోజనాలను కాపాడుతుందని ఆశింపబడుతున్నది.

జపాన్ నుంచి భారత్‌కు పరిపంట నిపుణులు

శ్రీమన్నారాయణ్ ఆహ్వానం: ప్రతిరాష్ట్రంలోను ఒక నమూనాక్షేత్రం ఏర్పాటుకు ఆలోచన

టోక్యో, మే 8:

పరిపంట విషయంలో సాంకేతికమైన సహాయం చేయవలసిందిగా భారత ప్రభుత్వం తాలూకు ఉన్నతోద్యోగి ఒకరు జపాన్‌ను కోరారు. పరిపంటలో నిపుణులను కొందరిని భారత్‌కు పంపించవలసిందిగా సూచించారు.

భారతదేశంలో ఇప్పటికి మూడు సంవత్సరాలుగా జపాను పరిపంట నిపుణులు దాదాపు 25 మంది పనూనా క్షేత్రాలలో పనిచేస్తూ వున్నారు. ఈ విషయాన్నిగూర్చి విస్తారిస్తూ ప్రణాళిక సంఘం సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్, టోక్యోలో వుండగా, ప్రతి రష్ట్రంలో ను ఒక నమూనా క్షేత్రం చొప్పు ఏర్పాటు చెయ్యాలని భారత ప్రభుత్వం ఆశిస్తున్నదని, కాబట్టి జపాను మరికొంతమంది పరిపంట నిపుణులను పంపివేయగలదని సూచించారు. ఈ నిపుణులను పిలిపించడం భారత ప్రభుత్వం అభిమతం అని గూడా ఆయన అక్కడ తెలియజేశారు.

శ్రీ శ్రీమన్నారాయణ్ ఇటీవల జపానుకు వచ్చారు. ఆ సందర్భంలో జపాను పరిపంట నిపుణులకు భారత ప్రభుత్వం ఈఆహ్వానాన్ని అందజేశారు.

జెస్టార్ వ్యవసాయ క్షేత్రం: రష్యా సహాయం

ఇది ఇప్పుడుండగా రాజస్థాన్‌లో జెస్టార్ అనేచోట నెలకొల్పబడుతున్న జెస్టార్ కేంద్ర యాంత్రిక వ్యవసాయ క్షేత్రానికి రష్యా చేకూర్చగల సహాయాన్ని గురించిన ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు జరిగాయి. ఈ వ్యవసాయక్షేత్రం ప్రధమదశ నిర్మాణానికు అవసరమైన యంత్రాలను రష్యా సప్లయి చేస్తుంది.

ఈ క్షేత్రం ఆసియాలో పెద్దపెద్ద వ్యవసాయ క్షేత్రాలలో రెండవది. ఇక్కడ అవసరమైన యంత్రాలకు 2.6 మిలియన్ రూపాయలు కాపాడి వుంటాయి. ఇందులో మొదటి దశలో 1.9 మిలియన్ రూపాయలు, రెండో దశలో 0.9 మిలియన్ రూపాయలు ఖర్చు అవుతాయి.

ప్రారంభదశలో ఈ క్షేత్రంలో పాలకు 25 వేల మణుగుల ప్రత్తి, నూనెగింజలు; 60 వేల మణుగుల పప్పుధాన్యాల ఉత్పత్తి అవుతుంది. ఇందులో 300 మందికి స్థిరఉద్యోగాలూ మరో మూడువందలకి కూలి పనులు లభిస్తాయి.

నవభారత నిర్మాణం కోసం శిక్షణ

పంచగని కొండల్లో శిబిరం

పంచగని, మే 6: పూనా సమీపములో పంచగని కొండల్లో జరుగుతున్న శిబిరములో నవభారత్ నిర్మాణానికి నాయకత్వ నాయకులు తయారు అవుతున్నారు.

ప్రతిదినము సూర్యోదయాత్పూర్వము 300 మంది విద్యార్థులు వ్యాయామ శిక్షణకు మైదానములో దూకుతారు. అప్పటినుండి సాయంత్రము వరకు ఈ యువకులు భవిష్యత్ నాయకులుగా తయారుఅవుటకు అవసరమైన శిక్షణను పొందుతూ వుంటారు.

మహాత్మాగాంధీ అన్నట్లు భగవద్భావే లేదా అంతర్వాణిని విడము అ ప్రకారము నడుచుకోవడము అనేది పిల్లాల్లకెల్లా ప్రధానమైనది.

విద్యార్థులందరు గదులను శుభ్రము చేయడము అంట్లుతోమడము, అన్నము వడ్డించడములాంటి పనులలో పాల్గొంటారు. వర్తమాన సమస్యలను నానికి పరిష్కార మార్గాలను బృందాలుగాచేరి చర్చిస్తూ వుంటారు, నటన చేతివనులు: ఇతరవినులు కూడా ఇక్కడ నేర్చుతున్నారు.

విద్యార్థులు రచించిన మౌనత నాటకాలను, పాటలను, ప్రతిభాత్రి ప్రదర్శిస్తూ వుంటారు. శిబిర వార్తాపత్రికను తయారుచేసి విద్యార్థులకు వరుగ పౌరులకు అమ్ముతున్నారు. శ్రీ రజీ మోహన్‌గాంధి వారి అనుచరులు నాయకత్వమున ప్రధాన శిక్షణ తరగతులు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రము జరుగుతున్నాయి.

శిక్షణ పూర్తి అయినతరువాత బొంబాయి పూనా, హైదరాబాద్, మద్రాస్‌కాని 66 కళాశాలలనుండి వచ్చిన 300 మంది విద్యార్థులు వారు నేర్చుకున్న అంశాలను గ్రామాలు పట్టణాలు, నగరాలలో ప్రచారంచేయడానికి వెడతారు.

"దీనిని ఒక గొప్ప లేబొరేటరీగా భావిస్తున్నాను. అణుశక్తికి సంబంధించిన మహా ప్రయోగాలు చికాగో ఫుట్‌బాల్‌స్టేడియంలో జరిగాయని చెపుతారు. ఆ ప్రయోగాలవల్ల అణుశక్తియొక్క మహాశక్తి వెల్లడి అయింది. ప్రపంచములో అదొక ప్రముఖ సంఘటన. ఈ పంచగని అటవీప్రాంతంనుండి అణుబాంబుకంటె శక్తివంతమైనది లభించవచ్చని నా నమ్మకము. భారతీయ యువకులు, యువతులు జాతిని మూతనగుగము, స్వర్ణయుగానికి చేర్చే మార్గమును కనుక్కుంటాము. దేశమును ప్రస్తుతపు అవ్యవస్థనుండి విముక్తి చేసే నాయకులుగా తయారుచేయుటయే మా లక్ష్యం" అని 1200 మంది విద్యార్థులు, పంచగని పౌరులసభలో మాట్లాడుతూ శ్రీ రజీ మోహన్‌గాంధీ చెప్పారు.

భారత్‌లో వానాకాలం: ప్రపంచ వాతావరణం

అమెరికన్ పరిశోధకుల వివరణ

వాషింగ్టన్, మే 5: భారతదేశంలో వేసవిలో వచ్చే వానల ప్రభావం యావత్తు ఉత్తరార్ధగోళంయొక్క వాతావరణంపై ఉండవచ్చునని ఆ వానలు చుట్టుప్రక్కల ప్రాంతం యొక్క వాతావరణాన్ని మెరుగుచేయవచ్చునని అంతర్జాతీయ హిందూమహాసముద్ర పరిశోధన బృందం (ఐ.బి.ఈ.ఓ.) వారు జరిపిన ప్రాథమిక పరిశీలనవల్ల తెలిసింది.

వేసవి వానలు భారత, పాకిస్తాన్‌ల్లో వాతావరణంలో విస్తృతపరిమాణంలో శక్తిని ప్రవేశపెడతాయని, ఆ ప్రాంతంలోను, బహుశా యావత్తు భూగోళంలోను వాయుప్రసారం ఉష్ణోగ్రతలపై ప్రభావాన్ని చూపుతాయని ఐ.బి.ఓ.ఈ. వారి వాతావరణ కార్యక్రమం తాలూకు శాస్త్ర డైరెక్టరు డాక్టరు కోలిన్ ఎస్. రామేజి తెల్పారు. ఆయన మాటలను నేడు జాతీయ సైన్సు ఫౌండేషన్ ఉదహరించింది. అమెరికా ఈ అంతర్జాతీయ పరిశోధన కార్యక్రమంలో పాల్గొనటానికి ఈ సంస్థ కారణం.

భారత్‌లో వచ్చే వానలకు, వాటితర్వాత అనేక ప్రాంతాలలో కనిపించే వాతావరణ మార్పులకు సంబంధం ఉన్నట్లు తమ పరిశీలన తెల్పిందని శ్రీ కోలిన్ తెల్పారు. ఆయన హవాయ్ విశ్వవిద్యాలయానికి వెళ్లే లోపలే వాషింగ్టన్‌లో ఆగారు.

భారత వాతావరణ శాస్త్రజ్ఞులు, ముందుగా వాతావరణాన్ని సూచించటానికి అర్థశతాబ్దంగా జరుపుతున్నట్టుగానే నిరర్థకం కావచ్చునని తమ పరిశోధనాఫలితాలు తెల్పుతున్నాయని ఆయన వెల్లడించారు. భారత ఋతుపవనం స్థానిక సంఘటన కావచ్చునని ఇప్పుడు అనిపిస్తున్నదని, స్థానికమైన స్వల్పవ్యవధి మార్పులకు ఇది లోనవుతూ ఉన్నదని ఆయన తెల్పారు. దీర్ఘకాలానికి వాతావరణాన్ని సూచించటంలో భారీ విజయాన్ని సాధించలేక పోవటానికి దీనిని కారణంగా చెప్పుకోవచ్చునని ఆయన అన్నారు.

పార్లమెంటుకాంగ్రెస్ పక్ష కార్యవర్గం

కార్యదర్శులుగా రఘునాథ్‌సింగ్, బిభూతి మిశ్రాల్ఎన్నిక

న్యూఢిల్లీ, మే 7: పార్లమెంటు కాంగ్రెస్ పక్షం కార్యదర్శులుగా వచ్చే సంవత్సరానికి కూడా శ్రీ రఘునాథ్‌సింగ్, శ్రీ బిభూతి మిశ్రా ఎన్నికైనారు.

కోశాధికారిగా శ్రీ రామేశ్వరతాంతియా ఎన్నికైనారు.

కార్యవర్గానికి ఎన్నికైన 16 గురిలో శ్రీ జగ్జీవన్‌రామ్‌కు అందరికంటే ఎక్కువ వోట్లు వచ్చాయి. ఉభయసభలకూ చెందిన 411 మంది సభ్యులు ఎన్నికలలో పాల్గొన్నారు.

కార్యదర్శి పదవులకు పోటీచేసి వోడిపోయినవారు. శ్రీ జె. ఎన్. హజారికా, శ్రీ పి. వెంకటసుబ్బయ్య, శ్రీమతి యశోదారెడ్డి, కోశాధికారి పదవికి పోటీచేసి వోడిపోయినవారు శ్రీ హరిశ్చంద్ర హెడా కొన్నిపదవులకు పోటీ లేకుండ ఎన్నికైన వారిపేర్లు విన్నవి ప్రకటితమైనాయి.

వచ్చే సంవత్సరానికి కార్యవర్గం పూర్తి స్వరూపం ఇదీ:

నాయకుడు — శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ.
ఉపనాయకులు — శ్రీ సురేంద్ర మోహన్ పోస్ట్ (రా. స.) శ్రీ కె. సి. రెడ్డి (లో. స.)
కార్యదర్శులు — శ్రీ రఘునాథ సింగ్, శ్రీ బిభూతి మిశ్రా (లో. స.) శ్రీ ఆర్. ఎస్. పరచక్కర్తి (రా. స.)
కోశాధికారి — శ్రీ రామేశ్వరతాంతియా.

కార్యవర్గ సభ్యులు — సర్వశ్రీ జగ్జీవన్ రాం, డి. సంజీవయ్య, పి. ఆర్. రామకృష్ణన్, రామసుబగ్గిన్ గ్, రవీంద్రవర్మ ఆర్. ఎస్. పాండే, హెచ్. సి. మధుర్, ఎస్. ఎస్. మోరే, హబీబుల్లా, మెహతాబ్ అజిత్ ప్రసాద్‌జైన్, భగవత్‌ఝా ఆజాద్, శివరావు దేశముఖ్, సి. ఆర్. బసప్ప, కె. డి. మాలవీయ, హుమయూన్ కబీర్; జక్రియా అబు రంజీద్ (లో. స.), ఎం. పి. భార్గవ, సురేశ్‌దేశాయ్, బిదేశ్ కులకర్ణి, ఎస్ ఎన్. మిశ్రా, పి. డి. పాండే, కె. ఎస్. రామస్వామి, ఎస్. శ్రీరామ రెడ్డి, కుమారి శాంతాబెస్ట్ (రా. స.)

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన పార్టీ వార్షిక సర్వసభ్యసమావేశం జరిగింది. వార్షిక నివేదికలో ప్రధానమంత్రికీ, ఆయన ఆరోగ్యానికీ సంబంధించివున్న కొన్ని భాగాలకు కొందరు సభ్యులు అశేష వణ తెలుపగా, ఉపనాయకులు ఆ నివేదికను పరిశీలించి తిరిగి సమర్పించవలెనని నిర్ణయం జరిగింది.

ఈ సభలో శ్రీ నెహ్రూ పార్టీ పనిచేస్తున్న చేయవలసిన తీరుతెన్నుల గురించి సంగ్రహంగా ప్రసంగించారట. పలువురు సభ్యులుకూడా మాట్లాడారట.

వార్షిక నివేదికలో అక్షేపణలు, విమర్శలూ గురియైన భాగాలలో ఉదిగువ వాక్యం ఒకటి: "విదేశీవ్యవహారాలమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆనారోగ్యంవల్ల ఎన్నిసార్లు కోరినప్పటికీ విదేశీ వ్యవహారాలస్థాయి సంప్రదింపుల సమావేశానికి హాజరుకాలేకపోవటం దురదృష్టం" నివేదికలో ఈ వాక్యం వుండటం, నాయకుణ్ణి అప్రతిష్ఠపాలు చేయటానికి జరిగే కుట్ర ఫలితం అని ఒకసభ్యుడు అన్నారట.

మరి కొంతమంది సభ్యులు నివేదికను తయారుచేసేందుకు కార్యవర్గం ఒక ఉపసంఘాన్ని నియమించిందనీ, కాని ఆ ఉపసంఘం దీనిని పరిశీలించలేదనీ అన్నారట.

కార్యదర్శులలో ఒకరైన శ్రీ బిభూతి మిశ్రా, ఉపసంఘం సభ్యులు ఇద్దరూ నివేదికను తాము చూడనే లేదన్నారట.

లేఖలు

విజయవాడ అనుబంధం

ఆర్యా, విజయవాడ పురపాలక సంఘం ప్రత్యేకోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 5 వ తేదీగల మీ ప్రముఖ దినపత్రికలో ఫోటోలు, వ్యాసాలతో ప్రత్యేక అనుబంధం ప్రచురించినందుకు మమ్మల్ని అభినందించుచున్నాను. ఎరుపురించిన వ్యాసాలలోను, ఫోటోల విషయంలోను చాలా తప్పులు దొర్లినందుకు విచారిస్తున్నాను. వాటిలో ముఖ్యమైనవి :

మొదట్లో విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులుగా పనిచేసిన ముగురు పెద్దల ఫోటోలను సహృదయతతో మీరు ప్రచురించారు. అలా చేయడంలో స్వర్గీయు రావ్ బహదూర్ కిళ్లే ఫోటో క్రింద

బయటినుంచి క్రూడాయిల్ సంపాదనకు భారత్ యత్నం

ఇరాన్‌లో సౌకర్యాలు లభించగల సూచన: అలగేశన్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 6 : దేశం బయట నుంచి తనకు కావలసిన క్రూడాయిలును స్వతంగా సంపాదించుకునేందుకు భారత దేశం తగు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు పెట్రోలియం, కెమికల్ శాఖలో సహాయ మంత్రి శ్రీ అలగేశన్ నేడు రాజ్యసభలో నూనె, సహజ ఇంధన వాయువు సంఘం సవరణ బిల్లుపై చర్చకు సమాధానం ఇస్తూ తెలియజేశారు.

నూనె వ్యాపారంలో క్రూడాయిలు సరఫరా చాలా ప్రధానమైందని, ఇంతవరకు ఈ విషయంలో చేయగల్గింది ఏమీ లేక పోయిందని గూడా ఆయన అన్నారు.

"ఇరాన్ ప్రభుత్వం ఈ నూనెకు సంబంధించి మనకు సౌకర్యాలను చేకూరుస్తానంటున్నది. అక్కడి నూనె బావులు మన నూనె బావులకన్నా మంచివి. అక్కడి ఒక్క బావి మన 10 బావులకు సమానం. అందువల్ల ఈ సౌకర్యాలు మనకు లభిస్తే, దేశం బయట నుంచి క్రూడాయిలును తెచ్చుకోగల సావకాశం లభిస్తుంది" అన్నారు. అప్పుడు నూనె ఉత్పత్తి, శుద్ధి, పంపిణీ విషయంలో ప్రమాద భూయిష్టమైనవి జాతీయ ప్రాభవాలను, పలుకు బడులను తట్టుకొని నిల్వ త్రొక్కుకొనడం సాధ్యం కాగలదని గూడా చెప్పారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు : ఏటా మనం 50 కోట్ల రూపాయల విలువగల నూనెను దిగుమతి చేసుకుంటున్నాము. దేశంలో 20 లక్షల టన్నుల నూనె ఉత్పత్తి అవుతున్నది. ఈ పరిస్థితి మంచి బయట పడాలంటే దేశంలో మనం నూనె ఉత్పత్తిని అధికం చేసుకోవాలి. నూనె శుద్ధి కర్మాగారాలు దేశంలో ఉత్పత్తి అయిన నూనె నుపయోగా చెయ్యాలి, లేదా ఇతర దేశాలలో నూనెకు సంబంధించిన సౌకర్యాలను సంపాయించుకోవాలి. ఇప్పుడు మనం ఇందుకు ప్రయత్నం చేస్తున్నాము.

"మూడవ ప్రణాళిక అంతానికి దేశంలో 28—30 మిలియన్ టన్నుల నూనె అవసరం అవుతుంది. ఈ నూనె అంతా ప్రభుత్వ రంగంలోని నూనె శుద్ధి కర్మాగారాల మంచే రావాలి. అందువల్ల ప్రభుత్వం నూనెశుద్ధి శక్తిని పెనుమడింప చెయ్యాలని చూస్తున్నది.

"నాల్గవ ప్రణాళికలో పెట్రో— కెమికల్ పరిశ్రమలలో ప్రభుత్వం రు 500 కోట్ల జూకా పెట్టుబడి పెట్టవలసి రావచ్చు.

"కాలీర లోయలో ఇంకా నెలలో నూనె కోసం త్రవ్వకాలు ప్రారంభం అవుతాయి."

వెనకపడినవారి ఉద్ధరణ

ఎస్. కే. డే విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 7: వెనకబడివున్నవారిని ఉద్ధరించడం మీదనే ప్రజాస్వామ్యము, సామ్యవాదములయొక్క విజయం ఆధారపడివున్నదని విన్న ఇచ్చట ప్రారంభమైన రాష్ట్రీ సహకార మంత్రుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర సమాజవికాసశాఖ మంత్రి శ్రీ ఎస్. కే. డే ఉద్ఘాటించారు.

సమాజంలో వెనకబడివున్నవారికి ఎంతవరకు సహాయం చేయగల్గారో, అంతవరకు మన ప్రజాస్వామ్యము, సామ్యవాదము విజయం చెందినట్లు అన్నారు.

వెనకబడివున్నవారి అభ్యుదయం నిమిత్తం ఎన్నో పనులు చేసినా, వారి స్థితిలో ఇంకా మార్పువచ్చినట్లు కన్పించడం లేదన్నారు. వారిని ఉద్ధరించేందుకు కొత్త నాయకత్వం అవసరమని చెప్పారు.

పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు బిల్లు

న్యూఢిల్లీ, మే 6 : నేడు రాజ్యసభలో భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకుబిల్లుపై (1964) చర్చ అసంపూర్ణంగా జరిగింది.

ఆర్థికశాఖలో మంత్రి శ్రీ బలిరామ్ భగత్ బిల్లు లక్ష్యాలను వివరపరచుతూ ప్రణాళిక ఆశించిన పారిశ్రామికాభ్యున్నతి సమీక్షలని ప్రణాళికలో పరవతి ప్రాధాన్యం పొందితి, లేదా కేటాయింపులు మంజూరైన పారిశ్రామికవర్గాలు ఆర్థికపు యిబ్బందులు పడకుండా చూడడమే బ్యాంకు లక్ష్యమన్నారు

శ్రీ భూపేశ్ గుప్త (కమ్యూనిస్టు—పశ్చిమబెంగాల్) బిల్లును వ్యతిరేకిస్తూ పారిశ్రామికాభివృద్ధి బ్యాంకుకూడా స్టేట్ బ్యాంకు, ఎల్.ఐ.సి, ఐ.ఎఫ్.సి వలె పెద్ద పరిశ్రమలకే సహాయంచేసి గుత్తాందారీపోకడల వృద్ధికి దోహదమివ్వగలదన్నారు.

బ్యాంకు మొదట పదికోట్ల జారీ పెట్టుబడితో ప్రారంభించబడుతుంది.

క్యూబా విషయంలో బ్రిటన్ ప్రాగల్భాల వైఖరి

జాన్సన్ విచారం

వాషింగ్టన్, మే 7: క్యూబాపై అమెరికా పెగిస్తున్న ఆర్థిక దిగ్బంధనంలో బ్రిటన్ ప్రాగల్భాలు సహాయనిరాకరణం చేస్తున్నందుకు అధ్యక్షుడు శ్రీ జాన్సన్ విచారాన్ని వ్యక్తం చేశారు.

ఏమి జా అమెరికాకూ బాటు, తనలో ఈ ఆర్థిక దిగ్బంధన విధానాన్ని వదిలిపెట్టడం, ఈ విధానం ఇంకా తన ప్రభావం చూపిస్తున్నదని గూడా ఆయన అన్నారు.

బ్రిటన్ కువిదేశాలలో స్థావరాలు అనవసరం

కార్మికపక్షం ఉద్ఘాటన

లండన్, మే 7: బ్రిటన్ యొక్క మనుగడకు విదేశాలలో సైనికస్థావరాలు చాలా అనవసరం అని బ్రిటిష్ కార్మికపక్షం రక్షణ వ్యవహారాల వ్యాఖ్యాత శ్రీ హీలే నిన్న ఉద్ఘాటించారు.

విదేశాలలో బ్రిటిష్ రక్షణ వ్యయంపై జరిగిన చర్చలో మాట్లాడుతూ పశ్చిమ రాజ్యాల మొత్తం బలం, రష్యాబలం తులాధర్మం మీద ఈ మనుగడ ఆధారపడి వున్నదని, ఇందులో ఏడెన్, సింగపూర్లలో వున్న బ్రిటిష్ స్థావరాలు నిర్వహించేపాత్ర చాలా అల్పమైనదని, అసలు ఏమీలేదనిగూడా ఆయన వాదించారు.

న్యూఢిల్లీ, మే 6: లోక్‌సభ నేడు నిరవధికంగా వాయిదాపడింది.

హోమియోపతిలో శాస్త్రీ విశ్వాసం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: హోమియోపతి శాస్త్రసిద్ధమైన వైద్యవిధానమేనన్న నమ్మకలవారిలో తామగూడా ఒక్కడనని కేంద్ర మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్న ఇచ్చట విశదం చేశారు.

శ్రీ శాస్త్రి నిన్న ఇచ్చట వెహ్రా హోమియోపతి కాలేజి, ఆస్పత్రిలో ఒక భవనానికి ప్రారంభోత్సవంచేస్తూ ఇతరవైద్యాల వల్ల నయంకాని చాలా జబ్బులు హోమియోపతి వైద్యంవల్ల నయంఅయిన సందర్భాలు చాలా తనకు తెలుసనన్నారు. హోమియో మందులు చాలా చవుకు గనుక, ఈ దేశానికి ఆ పద్ధతి వైద్యం చాలా ఉపకరించగలదని గూడా శ్రీ శాస్త్రి చెప్పారు.

పోస్టుకార్డుపై నష్టం

న్యూఢిల్లీ, మే 7 ఒక పోస్టుకార్డును ఇట్వాడా చేసినప్పుడల్లా తపాలాశాఖకు 2.08 నయా పైసలు నికరనష్టం వస్తున్నది.

ఒక్కొక్కకార్డు తయారీకి ఖర్చు 0.7 న. పై. కాని అది ఉత్తరంగా ఒకరికి చేరేసరికి 7.38 న. పై. అదనపుఖర్చు అవుతోంది.

లోక్‌సభ పిటిషన్ల కమిటీ ఆ సభకు అందచేసిన ఒక నివేదికలో ఈ విషయం వుంది.

ఈజిప్టుకు కృశ్చేవ్ యాత్ర

మాస్కో, మే 6: యూగోస్లావియా నుంచి ఆర్మేనియా అనే పౌకలో రష్యాప్రధాని ఈ జిప్టులో పర్యటనార్థం బయలుదేరారు.

భారత్-నేపాల్ సరిహద్దుల్లోని ఖైనలోటన్ (బీహారు)వద్ద నిర్మించే గండక్ బరాజికి నేపాల్ రాజు శ్రీ మహేంద్ర మే 4 న శంకుస్థాపన చేశారు. బీహారు గవర్నరు శ్రీ అనంతశయనంఅయ్యంగార్, కేంద్ర ఇరిగేషన మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుగార్లను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

'షేక్ అబ్దుల్లాను పాకిస్తాన్, న్యూయార్కు వెళ్లనివ్వరాదు'

—వాజపేయి, మణి ప్రకటన

న్యూఢిల్లీ, మే 7: షేక్ అబ్దుల్లా పాకిస్తానగానీ, భద్రతామండలిముందు హాజరయేందుకు న్యూయార్కుగానీ వెళ్లేందుకు అనుమతించరాదని ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీయుతులు ఎ. బి. వాజపేయి, ఎ. డి. మణి నేడొక ప్రకటన చేశారు.

ఆయూబ్‌ఖాన్ ఆహ్వానంపై పాకిస్తాన్ వెళ్లేందుకు షేక్ అబ్దుల్లాకు అనుమతి నివ్వవలసిందని ప్రభుత్వంపై ఒత్తిడి జరుగుతున్నట్లు విని మేము చాలా ఆశ్చర్యపోయాము. ఈ సమయంలో షేక్‌అబ్దుల్లా పాకిస్తాన్ వెడితే కాశ్మీర్‌లో పరిస్థితి విషమరూపం దాల్చుతుంది కనుక ప్రభుత్వం లటువంటిదానికి ఒప్పుకోదని ఆశిస్తున్నాము.

షేక్‌అబ్దుల్లా భారతీయుడు. కాశ్మీర్ వివాదంపై పాకిస్తాన్ భారత దేశాలమధ్య మధ్యవర్తిగా వ్యవహరించటానికి ఆయనను అనుమతించరాదు. భద్రతామండలినుంచి ఆయనకు విద్దేశా ఆహ్వానమస్తే న్యూయార్కు వెళ్లేందుకుకూడా ప్రభుత్వం అనుమతి ఈయదని మేము ఆశిస్తున్నాము.

కమ్యూనిస్టు పార్టీకి సభ్యుని రాజీనామా

చిలకలూరిపేట, మే 6 : కమ్యూనిస్టు పార్టీలో సభ్యత్వానికి తాను రాజీనామా యిచ్చినట్లు తెలియజేస్తూ శ్రీ గార్లపాటి రాధాకృష్ణమూర్తి యిలా వ్రాస్తున్నారు :

"నేను 1948 నుండి కమ్యూనిస్టుపార్టీ సానుభూతిపరుడుగా ఉండి 1952 లో కమ్యూనిస్టుపార్టీ సభ్యునిగా చేరాను. ఇప్పటి వరకు చిలకలూరిపేట పట్టణం కమిటీ సభ్యునిగాను, చిలకలూరిపేట ప్రాంతీయ కమ్యూనిస్టు కమిటీ సభ్యునిగాను ఉన్నాను. ఇప్పుడు కమ్యూనిస్టుపార్టీలో నాకు ఉన్న ప్రాథమిక సభ్యత్వానికి, ప్రాంతీయ కమిటీ బాధ్యతకు రాజీనామా యిచ్చాను."

ఆహార పదార్థాలు

కల్తీ నిరోధం చర్యలు: ముఖ్యమంత్రి ప్రకటన

('ఆంధ్రపత్రిక' విలేకరి)

విజయవాడ మే, 7 : ఆహార పదార్థములలో కల్తీ నిరోధానికి ప్రత్యేక వ్యవస్థను ఒకదానిని ఏర్పాటుచేసే విషయం రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో వున్నదని ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి చెప్పారు. రాష్ట్రములోని వివిధ పురపాలక సంఘాల అభివృద్ధికి నాల్గవ ప్రణాళికలో రు 50 కోట్లు కేటాయింపవలసి వస్తున్నట్లుగా గూడా ఆయన తెలియజేశారు.

గత సాయంత్రం రామరం పురపాలక సంఘం సమర్పించిన పౌర సన్మానానికి సమాధానము చెబుతూ ముఖ్యమంత్రి పై విధముగా అన్నారు. సభకు పురపాలక వ్యవహారాలమంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో పురపాలక మంచినీటి సరఫరా పథకానికి శ్రీ బ్రహ్మానంద రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ పథకం ప్రథమకుకు రు 31½ లక్షలు రెండవదశకు మరో రు 20 లక్షల ఖర్చు కాగలదని అంచనా వేయబడినది.

ఈజిప్టులో కృశ్చేవ్ యాత్ర

మాస్కో, మే 6: యూగోస్లావియా నుంచి ఆర్మేనియా అనే పౌకలో రష్యాప్రధాని ఈ జిప్టులో పర్యటనార్థం బయలుదేరారు.

ఆల్జీరియాకు రష్యాసహాయం

సమిష్టి ప్రకటనలో వెల్లడి

మాస్కో, మే 6 : ఆల్జీరియాలో పర్యటించవలసిందిగా శ్రీ బెల్లా అందజేసిన ఆహ్వానాన్ని రష్యాప్రధాని శ్రీ క్రుశ్చేవ్ ఆమోదించారు. అయితే అక్కడికి ఆయన ఎప్పుడు వెళ్లేది తెలియదు.

ఆల్జీరియాకు రష్యా 115 మిలియన్ రూబుళ్ల దీర్ఘకాలిక ఆర్థికసహాయం చెయ్యడానికి ఆమోదించింది.

ఈ విషయాలు శ్రీ ఆల్జీరియా అధ్యక్షుడు శ్రీ బెల్లా రష్యాపర్యటనం పూర్తి అయిన అనంతరం వెలువడిన సమిష్టి ప్రకటనలో వెల్లడి చేయబడినాయి.

మైసూరు శాసన పరిషత్తు ఎన్నికలు

7 స్థానాలు కాంగ్రెస్ వశం

బెంగుళూరు, మే 7: మైసూరు శాసన పరిషత్తుకు జరిగిన ఎన్నికలలో 7 స్థానాలను కాంగ్రెస్ గెల్చుకొన్నది.

బెంగుళూరు, బళ్లారి గుల్బర్గా రాయచూరు షిమోగా, తుంకూరు, మైసూరు స్థానిక సంస్థల నియోజకవర్గాలలో ఈ ఎన్నికలు జరిగాయి.

ఈ ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఈవిధంగా ఆరుండ విజయాన్ని చేకూర్చినందుకు మైసూరు ముఖ్యమంత్రి వీరేంద్ర పాటిల్‌ను అభినందించారు.

విజయవాడలో సంగీత కార్యక్రమం

మద్రాస్ మే 7 : 'సంగీత భారతి' కళాకారులు మే 9 వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు విజయవాడ, రామోహన్ లైబ్రరీహాల్లో ప్రత్యేక సంగీతకచేరీ చేస్తారు.

లావోస్ ప్రభుత్వంలో, సైన్యంలో మార్పులు

దక్షిణపక్షం నాయకుల ప్రకటనలు

నియంయేన్, మే 7 : లావోస్ ప్రభుత్వంలో మార్పులువచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.

రాజధాని తమలతటతాము వదిలిపోయిన తటస్థులనే కొత్తవారిని వేస్తారనీ, పెథెట్ లావో వర్గానికి చెందిన మంత్రులు వచ్చేవరకూ వారికి బదులు ప్రతినిధులను నియమిస్తారనీ ఉపప్రధాని పౌమీనా పూన్ ప్రకటించారు.

ప్రధాని సౌవన్న ఫౌమా లో మాట్లాడిన మీదటే ఈ నిర్ణయం జరిగిందనికూడా ఆయన అన్నారు.

శ్రీ సౌవన్న ఫౌమా సోమవారంనాడు లంగ్‌ఖేలో వెల్లడించిన 'నూతన భావా'లను పెథెట్ లావో నాయకుడు సౌఫా నౌవాంగ్ తిరస్కరించి నట్లుకూడా శ్రీ పౌసవాన్ ప్రకటించారు.

ఇది ఇట్లావుండగా, లావోస్ సేనల సంస్కరించటానికి పై వికాధికారులు నిర్ణయించినట్లు ఇటీవలి దుర్ఘటనలు వాయకుడు జనరల్ కౌప్రాసీత్ అభయ్ అన్నాడు. తటస్థవర్గానికీ, దక్షిణపక్షానికీ చెందిన సేనలు ఇకనికస్పృహ్యంగా వుంటాయని ఆయన అన్నారు.

ప్రభుత్వంలో మార్పులు ఏమీ వుండవనీ, దక్షిణపక్షం సేన తమ అధీనంక్రిందికి వస్తుందని శ్రీసౌవన్న ఫౌమా తమకు తెలిసినట్లు పెథెట్ లావో నాయకుడు అన్నారు.

ఒంగోలుజిల్లా నిర్మాణావశ్యకత

ఒంగోలు పురపాలక సంఘంవారి తీర్మానం

(స్వకీయ విలేఖరి)

ఒంగోలు, మే 5 : ఒంగోలు పట్టణం కేంద్రంగా గుంటూరు-నెల్లూరు-కర్నూలు జిల్లాలలోని కొన్నితాలూకాలను చేర్చి ప్రత్యేక మైనజిల్లాను ఏర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేయాలని స్థానిక పురపాలకసంఘంవారు చెయిర్మన్ శ్రీ వరదా నారాయణరావు అధ్యక్షతను సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానించారు.

పంచాయితీ సమితులు, ఇతర పురపాలక సంఘాలుకూడా ఇలాంటి తీర్మానాలుచేసి ప్రభుత్వానికి పంపాలని కోరుతూ విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ నివేదిక ప్రకారం ఒంగోలు నీటి సమస్య వత్తకానికిగాను 1964-65 లో రెండులక్షల రూపాయల అప్పును మంజూరు చేయాలనికూడా వీరు ప్రభుత్వాన్ని కోరారు. ఈమధ్యను ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేసిన సమూహపథకంద్వారా పురపాలకసంఘం వారు, చేసవిలో నీటిసమస్య చిక్కును తొలగించడానికిగాను కుళాయిలద్వారా త్వరితంగా నీటిసమస్యకి ఏర్పాట్లు చేసినట్లు ప్రస్తుతం పట్టణంలో 80 పబ్లిక్ కుళాయిలు ఉన్నాయి. మరో 70 కొత్తగా ఏర్పాటు చేయదలుస్తున్నారు. ఈ సమూహపథకం అమలుకుగాను 55 వేల రూపాయలు వ్యయపరచారు.

రూర్కేలా విస్తరణకు 39 కాంట్రాక్టులు

రూర్కేలా, మే 6 : రూర్కేలా విస్తరణకుగాను ఆ ఉక్కు కర్మాగారం జనరల్ మేనేజరు శ్రీ ఎ. ఎస్. వెంకట్రేజ్ వర్మ జర్మన్ ఫరమ్‌లతో 39 కాంట్రాక్టులు వ్రాసుకొని సంతకాలు పూర్తిచేసుకు వచ్చారు.

పౌర హక్కుల బిల్లుకు సవరణ

అమెరికా సెనేట్ తిరస్కృతి

వాషింగ్టన్, మే 6 : పౌర హక్కుల బిల్లుపై 49 రోజులపాటు చర్చ జరిపిన అనంతరం అమెరికా సెనేట్ నేడు ప్రజాస్వామంగా దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఒక సెనేటర్ ప్రవేశపెట్టిన సవరణను 46-45 వోట్ల లేడాతో తిరస్కరించింది.

ఈ బిల్లు మూలంగా తటస్థించే కోర్టు అధికారసరళతను జ్యూరీచేత విచారణ జరిపించాలని ఈ సవరణ సూచించింది.

ఇంతకుముందు అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్ విలేఖరులగోష్ఠిలో మాట్లాడుతూ, ఈ బిల్లు ఈ వెలాఖరులోగాగాని, జూన్ వెలాఖరులోగాగని సభవారి ఆమోదం పొందగలదని తాము ఆశిస్తున్నట్లు చెప్పారు.

ఫ్లారిడాలో విమాన ప్రమాదం

నలుగురు విమాన బలాధికారుల మృతి

ఫోర్ట్‌నాల్టన్, (ఫ్లారిడా), మే 7: మామూలుగా కొనసాగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న సి-123 పై నికరవిమానం ఒకటి నిన్న ఈ సమీపంలో కూలిపోయినందున అమెరికా విమానబలానికి చెందిన నలుగురు అధికారులు మరణించారు.

మరో నలుగురికి గాయాలు తగిలాయి.

చైనా విందులు

న్యూఢిల్లీ, మే 6 : భారతదేశంలో చైనా రాయబారి కార్యాలయంకాని, కాన్సులేట్లుగాని, ఏర్పాటుచేసిన విందులకు ప్రభుత్వోద్యోగులు హాజరుకారాదన్న ఆదేశాలు ఏమీ ఏమీలేకపోయినా, ఆ ఉద్యోగులు ఆ విందులకు హాజరు కారాదని ప్రభుత్వం భావిస్తున్నది.

ఈ విషయాన్ని నేడు విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ భక్తదర్శన్, శ్రీ కామత్ వేసిన ప్రశ్నకు వ్రాతమూలంకంగా సమాధానం ఇస్తూ చెప్పారు.

అక్టోబరు 1వ తేదీనాడు భారతప్రభుత్వ వ్యవహార పత్రాల విభాగానికిచెందిన ఒక ఉద్యోగి చైనావారు ఏర్పాటుచేసిన విందుకు వెళ్ళారని, అయితే ఆ తర్వాత ఆ ఉద్యోగి తాను చేసిన పనికి విచారించి, క్షమాపణ చెప్పుకున్నారని శ్రీ భక్తదర్శన్ తెలియజేశారు.

ఇటువంటి పొరపాటు ఇకముందు చేయవద్దని ఆయన్ను హెచ్చరించడం జరిగిందనిగూడా ఆయన చెప్పారు.

బస్సు ప్రమాదం : 18 మందికి గాయాలు

మద్రాస్, మే 7 : ఇవాళ మధ్యాహ్నం పెరంబూర్‌లో ప్రభుత్వ బస్సు బి అండ్ సి మిల్స్ కాంపౌండు గోడకు ఢీకొన్న ఫలితముగా 18 మంది గాయపడ్డారు. బస్సు డ్రైవరు ప్రయాణం చేస్తున్న ఇద్దరు కండక్టర్లు తీవ్రంగా గాయపడినందున వారిని జనరల్ ఆస్పత్రిలో చేర్చారు. బస్సు బాగా దెబ్బతిన్నట్లు తెలుస్తున్నది.

రాజధాని వార్తలు

పత్రికా రచయితల బాధ్యతలు

గవర్నరు శ్రీ తానుపిళ్లై సలహా

హైదరాబాద్, మే 6: పత్రికలకు 'రిపోర్టింగ్' యదార్థముగా నమ్మకంగా, వాస్తవంగా వుండాలనీ, మొత్తముమీద భారత దేశములో పత్రికలు బాగానేవ్యవహరిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ గవర్నరు నిన్న ఇక్కడ అన్నారు.

తమ గౌరవార్థము హైదరాబాద్ ప్రెస్ రిపోర్టర్ల గిల్డు మహారాజా కిషన్ పర్షాద్ హాల్లో ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ గవర్నరు పత్రికారచయితలకు రాజ్యాంగము క్షుణ్ణంగా తెలిసివుండాలని, దేశము అభివృద్ధిలో పత్రికారచయితలకు ప్రధానపాత్ర వున్నదని చెప్పారు.

ఈ సందర్భమున హాలును చక్కగా అలంకరించారు.

గవర్నరు ఇలా చెప్పారు : "వివిధరాష్ట్రాల ప్రజలను సన్నిహితముచేయడానికి క్లబ్ ఎంతో ఉపయోగిస్తుంది. సంఘంలోని వివిధ వర్గాలమధ్య ద్వేషమును రెచ్చగొట్టేవార్తల విషయంలో జాగ్రత్తగా వుండాలి. రాజ్యాంగము అమలు జరిగే విధం చూడాలి. పత్రికా రచనాప్రమాణము పెంపొందుటకు వీలు కలిగించే సమితిని ఏర్పాటు చేసుకున్నందుకు రచయితలను అభినందిస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్‌లో సహజ సంపద పుష్కలముగా వుంది. ఇక అభివృద్ధి మానవకృషిపైన ఆధారపడి వుంటుంది. ప్రజాస్వామ్యం సక్రమంగా అమలు జరుగుటకుగాను స్వాతంత్ర్యమునకు పూర్వము చేసినంత త్యాగము చేయవలసి వుంటుంది. ఈ సందర్భములో పత్రికలు నిర్వహించవలసిన పని ఎంతైనా వున్నది."

(పారంభములో 'గిల్డు' అధ్యక్షుడు శ్రీ సి. వి. హెచ్. రావు స్వాగతంచెప్పి లక్ష్యాలను వివరించారు. శ్రీ పి. ఎస్. సుబ్రహ్మణ్యం వందనసమర్పణ చేశారు.

కమ్యూనిస్టుపార్టీలో చీలిక : బలాబలాలపై వివాదం

హైదరాబాద్, మే 6: ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ సుందరయ్య నాయకత్వాన పోటీ కమ్యూనిస్టుపార్టీ ఏర్పడిన తరువాత బలాబలాంపై వివాదము నడుస్తున్నది. వామపక్షము వారి ప్రాబల్యముగల కమ్యూనిస్టుపార్టీ నల్గొండ సమితి నలుగురు శాసనసభ్యులను పార్టీనుండి సస్పెండు చేశారు. దానిపై అభికారవర్గం ఒక ప్రకటనచేసింది. పార్టీనుండి తొలగించబడినవారికి సస్పెండు చేసే అధికారములేదని వారి వాదము. అనంతపురంలో తమకు బలం వుందంటే తమకు వుందని ఉభయులు అంటున్నారు. ఇంతవరకు తాడిపత్రి, గుత్తి, అనంతపురం, కదిరి, పెనుగొండ, హిందూపురం తాలూకా సంఘాలు జాతీయసమితి తీర్మానమును నిరాకరించినట్లు వామపక్షము ఒక ప్రకటనచేసింది. ఉరవకొండ కల్యాణదుర్గం తాలూకాలుమాత్రం అధికార వర్గమువి వు వున్నట్లు అప్రకటనలో వుంది.

ఫిర్కాలు, తాలూకాలనుండి గ్రామాల మార్పు

హైదరాబాద్, మే 7: పిఠాపురం తాలూకాలోని చదలాడ గ్రామమును పెద్దాపురం తాలూకా క్రిందకు మార్చాలని ప్రభుత్వము ఆదేశించింది.

పోలవరం తాలూకా, గూటాల ఫిర్కాలోని బల్లిపాడు, చెరుకుమిల్లి, వెంకటాయపాలెం గ్రామాలను పశ్చిమ గోదావరిజిల్లా, కొవ్వూరు తాలూకా తాళ్లపూడి ఫిర్కాకు మార్చాలని వుత్తర్వు నిశారు.

నెల్లూరుజిల్లా, సుళ్ళూరుపేట తాలూకాలోని చిల్లకూరు, పడ్డిపాలెం, పశ్చివరతూరు గ్రామాలను చిత్తూరుజిల్లా కాళహస్తి తాలూకాక్రిందకు మార్చాలని వుత్తర్వు చేశారు.

కాళహస్తి తాలూకా సీతంపేడు గ్రామాన్ని అదేజిల్లా, సత్యవీడు తాలూకా మార్చాలని ఆదేశించారు.

చిత్తూరుజిల్లా, పుత్తూరుతాలూకా యోగిమల్లవరం గ్రామాన్ని అదేజిల్లా చంద్రగిరి తాలూకాక్రిందకు మార్చాలని వుత్తర్వు చేశారు.

ఆయుర్వేద మహాసభ

హైదరాబాద్, మే 7: అఖిలభారతఆయుర్వేద కాంగ్రెసు, అఖిలభారత ఆయుర్వేద విద్యాపీఠం తాలూకు సెంట్రల్ ఆర్గనైజింగ్ కమిటీ తాలూకు సాయంసంధ్య సమిష్టి సమావేశము మే 14, 15 తేదీలలో జరుగుతుంది. ప్రముఖవైద్యులు సమావేశములో పాల్గొంటారు. ఆయుర్వేద అకాడమీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గయా ప్రసాద్ శాస్త్రితో ఒక సన్నాహసంఘం ఏర్పాటు అయింది.

మదరాసు వార్తలు

ఆహార ధాన్యాల వ్యాపారం: మధుర వాణిజ్య మండలికో క్కెలు

మధుర, మే 7 : లైసెన్సు లేకుండా ఆహారధాన్య వర్తకము చేసుకునే పరిమితిని హెచ్చించాలని, వ్యాపార మొత్తముతో నిమిత్తము లేకుండా టోకు వర్తకులు చెల్లించవలసిన డిపాజిట్‌ను రు 100 లుగా నిర్ణయించాలని మధుర రాంనాడ్ వాణిజ్య మండలి మద్రాస్ ప్రభుత్వాన్నికోరింది.

ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో మినహాయింపు పరిమితిని ఏదో ఒక ఆహార ధాన్యానికి 10 క్వింటాల్సు నుండి 25 క్వింటాల్సుకు, అన్ని ధాన్యాల వ్యాపారానికి 25 క్వింటాల్సు నుండి 50 క్వింటాల్సు హెచ్చించాలని కోరారు. ఈ లేఖ కాపీని రాష్ట్ర ఆహార శాఖ మంత్రి కూడా పంపారు.

తూర్పు పాకిస్తాన్ నుండి కాందిశీకుల రాక

మద్రాస్, మే 7 : తూర్పు పాకిస్తాన్ నుండి 200 కాందిశీక కుటుంబాలు ప్రత్యేక రైల్లో ఇవాళ రాత్రి ఇక్కడికి చేరారు. మద్రాస్‌లో పునరావాసము కల్పించనున్న వెయ్యి కుటుంబాలలో ఇది మొదటి జట్టు. రాయపూర్ నుండి వచ్చిన ప్రత్యేక రైలును రాయపురమునకు మళ్లించారు. తరువాత ఆ రైలు కోయంబత్తూరుకు బయలుదేరింది. ఈ జట్టుకు కోయంబత్తూరులో పునరావాసము కల్పిస్తారు. మిగిలిన జట్లకు సేలం, మధుర, తిరుచ్చి, తంజావూరులలో పునరావాసము కల్పిస్తారు. ఈ కుటుంబాలకు వృత్తి ఏర్పడేవరకు నిర్వహణ భత్యము ఇవ్వడానికి మద్రాస్ ప్రభుత్వము ఏర్పాట్లుచేసింది.

మద్రాసులో వడగాడ్పులు

మద్రాస్, మే 8 : మద్రాస్ నగరము నిన్న మధ్యాహ్నం 109.9 ఫా (43.3 సెం. గ్రే) ఉష్ణోగ్రత నమోదు అయింది. వదేళ్ల ఈ మధ్య వేసవి ప్రారంభములోనే ఇంత వేడి నమోదు అవటం చూడలేదు. మీనంబాకం, నుంగంబాకంలలో ఒక డిగ్రీ హెచ్చు తగ్గుగా ఉన్నా మొత్తము మీద జనములకు చాలా బాధ అనిపించింది. ఉదయం 10 నుండే వేడి గాలి ప్రారంభమై ఉష్ణం క్రమంగా పెరిగింది. మీనంబాకంలో మధ్యాహ్నం 12 గంటలకు 39.5, 12—30 లకు 40.5, 1 గంటకు 41.2, 1—30 గంటలకు 42.0, 2—00 గంటలకు 42.6 2—10 లకు 43.30 సెంటిగ్రేడు డిగ్రీలు నమోదు అయింది. నుంగంబాకంలో అత్యధిక ఉష్ణం 1—15 లకు 42.3 (108.2) డిగ్రీలు నమోదు అయింది. 2 గంటల నుండి గాలి తిరిగి ఉష్ణం తగ్గడము ప్రారంభించింది.

నిరుడు ఉష్ణం 107.6 డిగ్రీలు దాట లేదు. గత 50 సంవత్సరాలలో ఉష్ణగత 110 డిగ్రీలు దాటలేదు. 1910 మే 21 న మాత్రము అత్యధికోష్ణము 113 డిగ్రీల నమోదు అయింది.

గంటకు 25 మైళ్ల వేగములో పడమర గాలి వీచుట వలన ఉష్ణోగ్రత పెరిగినట్లు వాతావరణ పరిశీలన కార్యాలయంకు చెందిన డా. ఎ. కే. ముఖర్జీ చెప్పారు. ఈ సంవత్సరము సైక్లోన్ వాసలు 15 రోజులు ముందుగా ప్రారంభ మయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

న్యూస్ ప్రింటు ఉత్పత్తి: సప్లయి

ప్రత్యేక ప్రణాళిక

న్యూఢిల్లీ, మే 6 : పత్రికలు ఉపయోగించే కాగితం ఉత్పత్తి, సప్లయి మున్ముందు వాటికి ఇదేళ్ళకు సరిపోను ఒక సమగ్ర ప్రణాళికను తమశాఖ తయారు చేస్తున్నట్లు కేంద్ర సమాచారశాఖామంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడు తెలియజేశారు.

పత్రికల కాగితం ఎగుమతి, ప్రత్యేకించి, దేశంలో ఆ కాగితం ఉత్పత్తివృద్ధి, న్యూస్ ప్రింట్ మిల్లుల స్థాపనను ప్రోత్సహించడం, మున్ముందు ఈ పథకంక్రిందకు రాగలదన్నారు.

సమాచారశాఖకు చెందినపార్లమెంటు సభ్యుల సంప్రతింపుల సంఘసమావేశంలో అధ్యక్షస్థానంనుంచి ఆయన మాట్లాడుతూ పత్రికా పరిశ్రమను ప్రత్యేక పరిశ్రమగా పరిగణించి సదుపాయాలు కలుగజేయవలసిన ఆవశ్యకత కలదని తానూ అభిప్రాయపడుతున్నానన్నారు.

చిన్నపత్రికల, దేశభాషాపత్రికల యిబ్బందులుగురించి ప్రత్యేకించి ఆలోచించగలనని హామీ యిచ్చారు.

పశ్చిమగోదావరిలో ఆహార ధాన్యాల సాగుబడి తగ్గుదల

చెఱకు విస్తీర్ణం, దిగుబడి పెరుగుదల

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, మే 7: పశ్చిమగోదావరిజిల్లాలో మొత్తం అన్నిరకాల పంటలక్రింద సాగుఅయిన భూమి 1962-63 కన్నా 1963-64లో 7 శాతం హెచ్చింది. 1962-63 లో 8,93,787 ఎకరాలు సాగై యుండగా, 1963-64 లో అది 9,58,460 ఎకరాలకు పెరిగింది. కాని ఆహారధాన్యాలక్రింద సాగుబడిఅయ్యే భూమి 1962-63 కన్నా 1963-64 లో తగ్గిపోయింది. 1962-63 లో 8,36,491 ఎకరాలు ఆహారధాన్యాలకు సాగై యుండగా 1963-64 లో 8,23,665 ఎంతయిమాత్రమే సాగైనది ముఖ్యంగా సార్వా పరిపంట విస్తీర్ణం జిల్లాలో ఈ సంవత్సరం 18 శాతం తగ్గిపోయింది. 1962-63 లో 7,12,658 ఎకరాలు పరి సాగుబడియై యుండగా 1963-64 లో 5,85,689 ఎకరాలు మాత్రమే సాగైనవి. దీనికి ముఖ్యకారణం పంట ప్రారంభదశలో వర్షాలు లేకపోవడం వల్ల పశ్చిమప్రాంతాలలో చాలా భూమి సాగుచేయ వీలులేకపోయింది.

చెరుకుపంట మాత్రం ఈ సంవత్సరం పంట విస్తీర్ణంలోనే గాక, సగటుపంట దిగుబడిలోగూడ గమనించదగిన అభివృద్ధి కన్పించింది. 1962-63 సంవత్సరంలో ఖరీఫ్, రబీ తరుణాలు రెండింటిలోను 29890 ఎకరాలు సాగై యుండగా, 1963-64 లో ఇది 45,000 ఎకరాలు అనగా 50 శాతము అభివృద్ధియైనది. ఇంతేగాక సాధారణముగా జరపబడిన పంట దిగుబడి లెక్కల ప్రకారము 1962-63 లో సగటున ఎకరానికి 30,8 టన్నుల దిగుబడిరాగా, 1963-64 లో ఎకరానికి 36.8 టన్నుల దిగుబడి, అనగా 19 శాతం అభివృద్ధి కనుగొనబడింది. మన్యం, నేరు శనగక్రింద సాగైన విస్తీర్ణం 1962-62 కన్న 63-64 లో తగ్గిపోయినది.

ధరవరలు

ప్రధానమైన ఆహార పదార్థాల ధరలు గత సంవత్సరమునకన్న ఈ సంవత్సరం గమనించదగినంతగా పెరిగినవి. 1963 ఏప్రిలు 1 వ తేదీని 2 వ రకం బియ్యం క్వింటాలు 1 కి రు 50.45 ఉండగా ఈ సంవత్సరం (1964) ఏప్రిలు 1 వ తేదీని రు 62.16 అనగా 24 శాతం అధికమైనది. ఆ విధంగానే కందిపప్పు ధర రు 64.44 నుండి రు 100.00 కి అనగా 55 శాతమున్నూ, పెసరపప్పు ధర రు 67.77 నుండి రు 100.00 కి అనగా 48 శాతమున్నూ పెరుగగా వెలగపండు రు 156.00 నుండి రు 200.00 కు అనగా 29 శాతమున్నూ పెరిగినవి. అలాగే బెల్లం 56 శాతమూ, ధనియాలు 100 శాతము, పంకాయలు 122 శాతము, మిర్చి 14 శాతము, పసుపు 17 శాతము, నెల్లుల్లి 30 శాతము, కిరసనాయిలు 23 శాతమూ ధరలు పెరిగినవి.

పంట దిగుబడి పెంపకం

గత దశాబ్దంలో తరుణం సాలమూరు గ్రామంలో 500 ఎకరాలలో పంట దిగుబడి నత్యధికి చేసే పథకం జయప్రదమైనందున, ఆ పరిశోధన ఈ ప్రథమ (సార్వా) పంట తరుణంలో, జిల్లాలో ఆరుప్రాంతాలలో మొత్తం 3811 ఎకరాలలో పనులు జరపడానికి నిర్ణయింపబడింది. ఈసందర్భంలో జిల్లా సాంద్ర వ్యవసాయపథక నిర్వహణాధికారి శ్రీ అద్దంకి సుబ్రహ్మణ్యంగారు, ఈ విస్తీర్ణం ఎక్కువ ఎక్కడ ఎంతలో నిర్ణయాలు జరిగినవనీ ఈ విషయము బ్లాకు అధికారులకు, వ్యవసాయశాఖ విస్తరణాధికారులకు ఉత్తర్వులు పంపబడినవనీ. ఈ ప్రాంతాలలో రైతులకు కావలసిన ఎరువులు, సాంకేతిక సహాయము, పరికరాలు, ఋణసదుపాయము లభించేట్లు ఏర్పాటు చేయబడినదనీ అన్నారు. ఇందు నిమిత్తం నిర్ణయింపబడిన ప్రాంతాల వివరాలు ఇవి:

1. అత్తిలి సమితిలో సాలమూరు గ్రామం 1000 ఎకరములు. 2. గణపవరం సమితిలోని మందపల్లి గ్రామంలో 504 ఎకరములు 3. పాలకొల్లు సమితిలోని లంకలకోడేరు గ్రామం 550 ఎకరములు. 4. నరసాపురం సమితిలోని శిరగాలపల్లి గ్రామం 560 ఎకరములు 5 పెంటపాడు సమితిలోని రావిపాడు గ్రామం 620 ఎకరములు. 6: విడదవోలు సమితిలోని పురుషోత్తపల్లి, పందలపర్రు గ్రామం 577 ఎకరములు.

బళ్లారి హాస్పేట ప్రాంతంలో ఉక్కు కర్మాగారం

సుబ్రహ్మణ్యానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 7: బళ్లారి-హాస్పేట ప్రాంతంలో నాల్గవ ప్రణాళికకాలంలో ఒక ఉక్కు కర్మాగారాన్ని నిర్మించాలని మైసూరు రాష్ట్రాలు అర్జీలు పార్లమెంటు సభ్యులతో సహా ఒక ప్రతినిధివర్గం కేంద్ర ఉక్కు, గనులు మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యాన్ని కలుసుకొని విజ్ఞప్తి చేసింది.

ఈ సందర్భంలో వీరు ఒక విజ్ఞాపన పత్రాన్ని కేంద్రమంత్రికి సమర్పించారు. అందులో బళ్లారి-హాస్పేట ప్రాంతంలో ఇనుము బాగా దొరుకుతుందని, ఇంతవరకు తెలిసిన అంచనాలనుబట్టి ఆ ప్రాంతంలో 1000 మిలియన్ టన్నుల ఇనుము వున్నట్లు తేలిందని పేర్కొన్నారు. పోతే ఉక్కు ఉత్పత్తికి అవసరమైన నున్నపురాయి, నీరు, విద్యుచ్ఛక్తి గూడా ఆ ప్రాంతంలో సులభంగా లభ్యంకాగలవని చెప్పుకున్నారు.

నాల్గవ ప్రణాళికలో ఉక్కు కర్మాగారం విషయమై ఇంకా నిర్ణయం జరగలేదని, ఆ విషయం ఇంకా సాంకేతికసంఘం పరిశీలనలో వున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పినట్లు ఈ ప్రతినిధివర్గంలో ఒకరైన శ్రీ టి. సుబ్రహ్మణ్యం (ఎం. పి.) తెలియజేశారు.



పార్లమెంటు సెంట్రల్ హాలులో మాజీ-రాష్ట్రపతి కీర్తిశేషులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ చిత్రపటాన్ని మే 5 వ తేదీన రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఆవిష్కరించారు. వేదికమీద ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్, ప్రధాని శ్రీ నెహ్రూలను చూడవచ్చు. కాస్పూర్ చిత్రకారుడు శ్రీ హెచ్. ఎస్. త్రివేది రెండు సంవత్సరాలు కష్టించి ఈ సిలువెత్తు చిత్రాన్ని తయారుచేశారు.

మంచిర్యాలకు తూ.పాక్ శరణార్థుల జట్టు

రాయపూర్, మే 6: రాయపూర్ తాత్కాలిక శిబిరాల్లో విడిసియున్న 268 తూర్పు పాకిస్తాన్ శరణార్థులు కుటుంబాల జట్టు ఒకటి మొన్న ఆంధ్రప్రదేశ్‌లోని మంచిర్యాల పునరావాస శిబిరానికి బయలుదేరివెళ్ళింది.

శరణార్థులు ఒక సంఘంగా ఏర్పడి ఈ తాత్కాలిక శిబిరాలనుండి శరణార్థుల కుటుంబాలను పునరావాస ప్రాంతాలకు పంపటానికి అధికారులు ఎటువంటి ప్రయత్నంచేసినా ప్రతిఘటించటానికి నిశ్చయించుకున్న ఫలితంగా మే 3వ తేదీన ఇక్కడ అల్లర్లు జరిగాయి. ఆ సంఘటన తర్వాత ఈ శిబిరాలనుండి బయల్దేరి వెళ్లిన మొదటి జట్టు ఇదే.

సహకార వ్యవస్థలద్వారా నిమ్నజాతుల అభివృద్ధి

రాష్ట్ర సహకారమంత్రుల సిఫార్సులు

న్యూఢిల్లీ, మే 7: సహకార సంస్థలద్వారా వెనకబడి వున్న జాతుల అభివృద్ధికి కృషిచేయవలసిన అవశ్యకతను గురించి రాష్ట్రసహకార మంత్రుల సమావేశం కొన్ని ముఖ్యమైన సిఫార్సులు చేసింది.

కేంద్ర సమాజవికాస, సహకారశాఖవారు ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి కొన్ని కేంద్రశాఖల ప్రతినిధులు, ప్రణాళికాసంఘంవారు, రిజర్వుబ్యాంకు ప్రతినిధులు హాజరైనారు. స్టేట్‌బ్యాంకు ప్రతినిధులుగూడా వచ్చారు. ఈ సమావేశం నేటితో ముగిసింది.

ఏదో కొన్నిమాట్లతప్ప సహకార సంఘాల మూలంగా వెనకబడివున్న తరగతుల ప్రజలకు ఎటువంటి లాభము చేకూరలేదని, ఈ తరగతి ప్రజలకు ఎంతవరకు ఈ సహకారసంఘాలు ఉపయోగపడాలో అంతవరకు ఉపయోగపడలేదని ఈ సమావేశంవారు తేల్చారు.

ఈ తెగలకు చెందిన వ్యక్తి స్వాతంత్ర్యానికి భంగంలేనివిధంగా సహకారవర్తి వ్యవస్థద్వారా ఈ నిమ్నజాతులవారికి ఎక్కువ సౌకర్యాలను, లాభాలను కల్పన చేయవచ్చునని గూడా వీరు తేల్చారు.

షెడ్యూల్డు జాతులకు సంబంధించినంతవరకు క్రిందినుంచి సహకార సంఘాలను ఏర్పాటుచేయాలని, అవసరమైతే వీటికి అధికార సహాయాన్ని, స్వచ్ఛందసహాయాన్ని సమకూర్చాలని ఈ సభవారు సిఫార్సుచేశారు.

కొండజాతులవారికి సంబంధించి నర్వీసు సహకారసంఘాలను ఏర్పాటుచేయడము. వ్యవసాయపు పంటలను కొనేందుకు మార్కెటింగు సౌకర్యాలను ఏర్పాటుచేయడము, అటవీ కార్మిక సహకారసంఘాలను ఏర్పాటుచేయడము జరగాలని, ఆదిమజాతులు నివశిస్తున్నప్రాంతాలలో అక్కడకు తగిన పరిశ్రమలను అభివృద్ధి పరచాలనిగూడా వీరు సిఫార్సుచేశారు.

అంతర్జాతీయ వ్యాపారం

సమితి కమిషన్ ఏర్పాటుకు బ్రిటన్ అమెరికాల సూచన

కనివా, మే 7: ప్రతి మూడు సంవత్సరాలకు ప్రపంచ వాణిజ్య మహాసభను జరిపిస్తూ వుండాలని, అంతర్జాతీయ వ్యాపార వ్యవహారాలకు సంబంధించి సమితి కమిషన్‌ను ఒకదాన్ని సృష్టించాలని బ్రిటన్ అమెరికాలు నేడు ఒక ప్రతిపాదన చేశాయి.

ఈ ప్రతిపాదనను ప్రపంచవ్యాపార మహాసభ నాల్గవసంఘం అమెరికా బ్రిటన్‌లు ప్రతిపాదిస్తున్నప్పుడు కెనడా, జపాన్, హాలండు, స్వీడన్‌లు ఆ రాజ్యాలతో చేతులు కలిపాయి.

ప్రపంచవాణిజ్య మహాసభ ప్రధానమైన బాధ్యత ఏమిటో ఈ ప్రతిపాదనలో వివరించబడింది: అంతర్జాతీయ వ్యాపారాన్ని, ముఖ్యంగా బలహీనదేశాల ఆర్థిక అభివృద్ధికి సంబంధించినంతవరకు ఏ విధంగా పెంపొందించడము, ఈ లక్ష్యాన్ని సాధించేందుకు జరగవలసిన పనులు ఏమో సిఫార్సుచేయడము—ఈ బాధ్యతగా ఇందులో పేర్కొనబడింది.

కేంద్రప్రభుత్వ ఉద్యోగుల కరువుభత్యం హెచ్చింపు

రూ. 3-50 మొదలు రూ. 15 వరకు: 23 లక్షల మందికిసౌకర్యం; పిల్లల చదువుకు కూడా సహాయం

ఢిల్లీ, మే 7: కేంద్రప్రభుత్వపు సివిలియన్ ఉద్యోగులు దాదాపు 23 లక్షల మందికి గత ప్రబవరి ఒకటవ తేదీనుంచి కరువుభత్యం హెచ్చించబడింది. వారి వారి జీతాలుబట్టి నెలకు మూడు న్నర రూపాయలనుంచి 15రూపాయలవరకు హెచ్చుదల వుండగలదు.

కార్మికవర్గం వినియోగవస్తువుల సూచి గత జనవరిలో 135 పాయింట్లు చేరినందున కరువుభత్యం హెచ్చించడం జరిగింది.

400 రూపాయలు మొదలు 580 రూపాయలవరకు బేసిక్ వేతనం కలవారికి కరువుభత్యం సదుపాయం విస్తరింపజేసేందుకు కూడా ప్రభుత్వం నిర్ణయించింది. వారికి 20 రూపాయలు కరువుభత్యంగాయిస్తారు.

ఆర్థికశాఖలో మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ కొత్త కరువుభత్యం రేట్లను నేను రాజ్యసభలో ప్రకటించారు.

తాము ఆమోదించిన ద్వితీయవేతన నిర్ణయ సంఘం సిఫారసుల నమరించి ప్రభుత్వం వారు నేటి ఉదయం అత్యున్నత స్థాయిలో సమావేశంజరిపి, కరువుభత్యం రేట్లను సమీక్షించి, ఆ నిమ్నట హెచ్చించి వివరాలను ప్రకటించారు.

ఈ పెంపువల్ల ప్రభుత్వానికి అదనంగా 14 కోట్ల రూపాయల వ్యయంకాగలదు.

ఇటు కరువుభత్యం పెంచి అటుకేంద్ర పనివారలవిద్యా అలవెన్సు సభకాన్ని సులభతరం చేశారు.

1962 లో మంజూరైన పథకం అనుసరించి ఉద్యోగి పనిచేసేచట్టంలో కాక చేరోకచోట పిల్లలు చదువుకొంటూ వుండే వారికి విద్యా అలవెన్సులు లభిస్తవి. ఇప్పుడు కొత్త ఏర్పాటుప్రకారం మిడిల్, హయ్యర్ సెకండరీస్కూల్స్ ట్యూషన్‌ఫీజు-రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినరేట్లు మేరకు-ఉద్యోగులకు ఇచ్చివేయాలి. అన్ని రాష్ట్రాలలోను ఈ వరకే ప్రాథమిక విద్య లమలులోకి వచ్చింది.

600 రూపాయలవరకు జీతంకల కేంద్ర ప్రభుత్వఉద్యోగులకు పై సౌలభ్యంవుంటుంది. రైల్వేసమాచారాలకు, ఆఫీసర్లుకాని రక్షిత దళాల వారికికూడా కొత్తపథకం వర్తిస్తుంది. ఆఫీసర్లకు వేరేవేతన అమలులోవున్నది. విద్యా సంబంధమైన సదుపాయాల కల్పనవల్ల కేంద్ర ప్రభుత్వానికి ఏటా దాదాపు 430 లక్షల రూపాయల వ్యయం కాగలదు.

కరువుభత్యం కొత్తరేట్ల వివరమిది:

రూ 20-50 పైసలు-109 రూపాయలవరకు జీతం వున్నవారికి.

రూ 25-50 పైసలు-110-149 రూపాయలవరకు జీతం వున్నవారికి.

రూ. 42-00 150-209 రూపాయలవరకు జీతం వున్నవారికి.

రూ. 50-00 210-299 రూపాయలవరకు జీతంవున్నవారికి.

రూ. 35-00 316-384 రూపాయలవరకు జీతం వున్నవారికి.

రూ 20-00 400 580 రూపాయలవరకు జీతం వున్నవారికి.

300-315; 385-899; 581-600 రూపాయలమధ్య జీతం వున్నవారికి కొన్ని సర్దుబాట్లకు అవకాశం వున్నది.

ప్రీమియం పైబు బాండ్ల డ్రా

మద్రాసు, మే 8: 1963 సంవత్సరపు (ప్రీమియం పైబుబాండ్ల (రు 100 లు, రు 5 లవిలువని) మొదటి డ్రా ఈనెల 11 వ తేదీన బొంబాయిలో జరుగుతుంది.

నేడే చూడండి
మద్రాస్-ప్రభాత్‌లో
3 వ వారం

జగపతి పిక్చర్స్

ఆత్మబలం

నిర్మాత: రాజేంద్రప్రసాద్
డైరెక్షన్: వి. మధుసూదనరావు

పడవ నడిపే గోపన్న అమ్మాయిగారు రాధకి
ఒక పాట నేర్పాడు. ఆపాట మీనోటకూడా పలికింది.
మీ గుండెలో మధుర భావాలు మీటింది.

హఠాత్తుగా అమ్మాయిగారి పెళ్లి నిశ్చయమైంది. మీ గుండె ఝల్లుమంది.
అమ్మాయిగారి కంటనీరు తిరిగింది. "ఏడ్చినా నవ్వినా కన్నీళ్లే వస్తాయి-
ఏ కన్నీటెనకాల ఏముందో తెలుసునా" అంటూ
ఒక పాట పాడాడు గోపన్న - మీరుకూడా దీవించి పంపారు.

జంటగా వెళ్లిన అమ్మాయిగారు- రెండేళ్లు తిరిగేసరికి ఒంటరిగా
పుట్టెడు దుఃఖం నెత్తిన వేసుకుని పుట్టింటికి తిరిగి వచ్చారు.
మీ గుండెలో కరుణ కన్నీరై గోపన్న నోట పాటగా ప్రవహించింది.
"పసిపాపలా నిదరపో తల్లిగా- బంగారు తల్లిగా" అంటూ ఓదార్చింది.
ఆ కన్నీటి గోదారిలోనే వారిద్దరూ తలదాచుకున్నారు.. ఈనాటికి
ఈబంధమేనాటిదో...

BM
బాబూ మూవీస్
మీగడపనసలు
BABU MOVIES

19 కేంద్రాలలో శతదినోత్సవాలు

బసంత్ - హైదరాబాద్

మారుతి	విజయవాడ	కృష్ణ	విజయనగరం	భవానీ	చీరాల
సరస్వతి	గుంటూరు	కేసరి	ఏలూరు	వెంకటేశ్వర	ఒంగోలు
కనకమహల్	నెల్లూరు	సత్యనారాయణ	తెనాలి	ప్రతాప్	తిరుపతి
రామకృష్ణ	విశాఖపట్నం	మినర్వా	మచిలీపట్నం	అంజలి	సికింద్రాబాద్
స్వామి	రాజమండ్రి	వెల్కమ్	భీమవరం	రామ	వరంగల్
వెంకటేశ్వర	కాకినాడ	కమలేశ్వర	అమలాపురం	రాయల్	తణుకు

ఈనాడు మేము జరుపుతున్న శతదినోత్సవాలు, ఒక మంచి ప్రయత్నంమీద
మీ అందరికీ గల ఆదరాభిమానాలే - అందుకు మాజోహార్లు
కొత్త ప్రయత్నం చేసే ముహూర్తంలో మాకు శక్తి చైతన్యాలను ఇచ్చేది
మీ ప్రోత్సాహమేనని విశ్వసిస్తున్నాము-

సి. సుందరం నిర్మాత
ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు
సమర్పణ శ్రీ శివిస్

NVKR

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras: 22244 & 21747; Hyderabad: 42703.